లక్ష్యం
సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్
రీజనల్ మేనేజర్,
సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
లక్ష్యం

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం
సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
కె.శ్యామ్, రీజనల్ మేనేజర్ సెల్: 63042 20819

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:351 శనివారం 14-2-2026 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## సంక్షేమం-అభివృద్ధి
# సమతూకం

- 20 నెలల్లో ఎంతో చేశాం..భవిష్యత్తులో మరింత చేస్తాం
- రూ. లక్ష కోట్లతో ఉద్యాన హబ్ గా రాయలసీమ అభివృద్ధి
- గాడిలో విద్యుత్ వ్యవస్థ -తొలిసారిగా విద్యుత్ ఛార్జీల ట్రూడౌన్
- జనాభా నిర్వహణ కోసం ఈ సెషన్ లోనే పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ
- నల్లమల సాగర్ పై తెలంగాణ అభ్యంతరాలు ఎందుకు
- ఫ్యాక్షన్ మనస్తత్వంతోనే హెరిటేజ్ సంస్థపై ఆరోపణలు
- గత పాలనలో జరిగిన మద్యం స్కాంను సుప్రీం కోర్టు కూడా తప్పు పట్టింది
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




**అమరావతి, ఫిబ్రవరి 13: లక్ష్యం న్యూస్**

కూటమి అధికారంలోకి వచ్చాక సంక్షేమం- అభివృద్ధి సమతూకంగా సుపరిపాలన ప్రజలకు అందుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎన్నికల్లో వాగ్దానాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని గాడిలో పెట్టడంతో పాటు...అభివృద్ధి బాట పట్టించామని వెల్లడించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో భాగంగా అసెంబ్లీలో శుక్రవారం చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. గత 20 నెలలుగా కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. గత ప్రభుత్వ పాలన వల్ల కలిగిన ఇబ్బందులను ఎలా అధిగమించింది వెల్లడించారు. నాటి ప్రభుత్వం చేసిన దురాగతాలను ఎండగట్టారు. రాష్ట్రంలో అభివృద్ధి-సంక్షేమాన్ని అడ్డుకునేలా కొందరు కుట్రలు పన్నుతున్నారని సీఎం చంద్రబాబు శాసన సభలో అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."గత పాలనలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి పని చేశాయి. గత ప్రభుత్వ హయాంలో పాలకులు అసెంబ్లీలో అవమానించిన తీరుకు కన్నీళ్లు పెట్టుకున్నాను. 2019-24 మధ్య నాలాగే చాలా మంది కన్నీళ్లు పెట్టుకున్న పరిస్థితి. విశాఖ వెళ్తే పవన్ కల్యాణ్‌ను అడ్డుకున్నారు. గతంలో అరాచకాలు చేసిన వాళ్లు ఇప్పుడు నీతులు చెబుతున్నారు. ప్రజలు ప్రతీ అంశాన్నీ గమనిస్తూనే సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటారు. దాని ఫలితమే కూటమి అద్భుత విజయం. రాష్ట్రంలో జరిగిన విధ్వంసంపై అధికారంలోకి వస్తూనే 7 శ్వేత పత్రాలను విడుదల చేశాం. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని ఆదుకున్న కేంద్రానికి ధన్యవాదాలు. నెలకు రూ. 2,750 కోట్ల మేర ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌గా అందిస్తున్నాం. ఏడాదికి రూ.33 వేల కోట్ల మేర నిధులు వెచ్చిస్తున్నాం. తల్లికి వందనం స్కీం కింద కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా అందరికీ ఆర్థిక సాయం అందించాం. స్త్రీశక్తి పథకం ద్వారా ఇప్పటి వరకూ 43.5 కోట్ల ప్రయాణాలు జరిగాయి. దీపం 2.0 ద్వారా ఏడాదికి 3 సిలెండర్లు ఉచితంగా మహిళలకు అందిస్తున్నాం. అన్నదాత సుఖీభవ ద్వారా రూ.20 వేల రూపాయలు మూడు విడతల్లో రైతులకు అందిస్తున్నాం. అన్న క్యాంటీన్లను అన్ని నియోజకవర్గాల్లోనూ ఏర్పాటు చేస్తున్నాం. సమాజంలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారందరినీ ఆదుకునేలా సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నాం. పీ4 ద్వారా భవిష్యత్‌లో మంచి ఫలితాలు వస్తాయి. సంపద ఉంటేనే ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయగలం... సంపద పంచగలం. అందుకే జీరో పావర్టీ ద్వారా పేదరిక నిర్మూలన కార్యక్రమాన్ని రాష్ట్రంలో చేపట్టాం. అట్టడుగు స్థాయిలో ఉన్న వారికి చేయూత అందించేందుకు పీ4 కార్యక్రమం. పేదరిక నిర్మూలనకు సంబంధించి దేశంలోనే ఇది అత్యుత్తమ మోడల్."అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**పీపీపీతోనే ప్రగతి... పురోగతి**

"పీపీపీ వల్ల సంపద సృష్టి జరుగుతోంది. రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు ఈ విధానంలోనే నిర్మితం అవుతున్నాయి. పీపీపీ విధానంలో ప్రాజెక్టు నిర్మించి నిర్వహిస్తారు. నిర్దిష్ట కాలపరిమితి తర్వాత ప్రభుత్వానికి అప్పగిస్తారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం. క్వాంటం నైపుణ్యాల కోసం కోర్సు నిర్వహిస్తుంటే 60 వేల మందికి పైగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ప్రస్తుతం ఇంధన రంగంలో ట్రాన్సిషన్ సమయం నడుస్తోంది. హరిత ఇంధనానికి డిమాండ్ ఉంది. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి సంబంధించి ఏపీ, మహారాష్ట్ర ఓ మోడల్ అవుతాయి. ఏపీలో ప్రొజ్యూమర్ విధానంలో ఇంధన ఉత్పత్తి చేయాలని భావిస్తున్నాం. సోలార్ ప్యానళ్లను ఇళ్లపై ఏర్పాటు చేసుకుని గ్రిడ్ కు అనుసంధానిస్తాం. సంజీవని ప్రాజెక్టు ద్వారా ప్రజారోగ్య సేవలను విస్తృతం చేస్తాం. ఈ నెల 16 తేదీన బిల్ గేట్స్ రాష్ట్రానికి వస్తున్నారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో డిజిటల్ హెల్త్ రికార్డులను తయారు చేసి వ్యక్తిగత ఔషధాలను కూడా అందించే అవకాశం ఉంది.

సంజీవని ప్రాజెక్టుపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యతను ఎమ్మెల్యేలు తీసుకోవాలి. జనాభా నిర్వహణపై ఈ అసెంబ్లీ సెషన్లోనే పాలసీ తెస్తాం. డెమోగ్రాఫిక్ డివిడెండ్ ను సమర్ధంగా వినియోగించుకోవడం ద్వారా సంపద సృష్టించేందుకు అవకాశం ఉంటుంది. మెగా డీఎస్సీ హామీ ఇచ్చి ఏడాది లోగానే టీచర్లకు పోస్టింగులు ఇచ్చాం. కానిస్టేబుళ్ల నియామకాలు కూడా పూర్తి చేసి స్టైఫండ్ ను రూ.4,500 నుంచి రూ.12,500కు పెంచాం. భూమి ఇవ్వకుండా, ప్రోత్సాహకాలు ఇవ్వకుండా పరిశ్రమలు, ఉద్యోగాలు ఎలా వస్తాయి...? ప్రముఖ పరిశ్రమలకు భూములు ఇస్తుంటే కొందరు వివాదం చేసే ప్రయత్నం చేస్తున్నారు. పరిశ్రమలను ప్రోత్సహించేలా ఎస్క్రో ఖాతా ఏర్పాటు చేస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో వేగంగా అనుమతులు ఇస్తున్నాం. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25.6 శాతం ఏపీకే వచ్చాయంటే ఏపీ బ్రాండ్ విలువ ఏమిటో అందరూ అర్థం చేసుకోవాలి. గత పాలకుల వేధింపుల కారణంగా అమర్ రాజా బ్యాటరీస్ పొరుగు రాష్ట్రానికి వెళ్లిపోయింది. విశాఖలో గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ పరిశ్రమలు వస్తున్నాయి. అనకాపల్లిలో ఆర్సెల్లార్ మిట్టల్ కూడా స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయబోతున్నాయి. రామాయపట్నం వద్ద బీపీసీఎల్ కూడా రూ.70 వేల కోట్లతో రిఫైనరీని ఏర్పాటు చేస్తోంది.

# రష్యా నుండి
## 288 ఎస్-400 క్షిపణులు..

న్యూఢిల్లీ నుంచి

భారత రక్షణ రంగ పటిష్టత దిశగా ముందడుగు పడింది. రష్యా నుండి 288 ఎస్-400 క్షిపణుల కొనుగోలుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో డిఫన్స్ అక్విజిషన్ కౌన్సిల్ (ణాూజ) సుమారు రూ.10,000 కోట్ల ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో జరిగే ఈ కొనుగోళ్లలో 120 స్వల్ప శ్రేణి క్షిపణలు, 168 సుదీర్ఘ శ్రేణి క్షిపణలు ఉన్నాయి. ఇప్పటికే కాంట్రాక్ట్ జరిగిన మరో రెండు ఎస్-400 వ్యవస్థలు ఈ ఏడాది జూన్, నవంబర్‌లో భారత్‌కు అందనున్నాయి



# హెరిటేజ్ మీద
## తప్పుడు ఆరోపణలు చేస్తున్న వైసీపీ

### స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ వైస్ చైర్మన్ పి.కుటుంబరావు




**మంగళగిరి లక్ష్యం న్యూస్**

హెరిటేజ్ ఫుడ్స్‌పై వైసీపీ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అబద్ధాలు, కల్పిత కథలతో కూడినవేనని స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ వైస్ చైర్మన్ పి. కుటుంబరావు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ఒక పత్రికలో ప్రచురించిన కథనం పూర్తిగా ఫిక్షన్ రైటింగ్ తప్ప వాస్తవాలు ఏమీ లేవని విమర్శించారు. ప్రజలు చదివేది నిజమా కాదా అన్న కనీస బాధ్యత లేకుండా వార్తలు వండివార్చడం బాధాకరమన్నారు.. హెరిటేజ్ సంస్థ తన చరిత్రలో ఎప్పుడూ ఏ ప్రభుత్వానికి, ఏ దేవాలయానికి లేదా ఏ ఇతర కంపెనీకి నెయ్యిని సప్లై చేయలేదు. హెరిటేజ్ కేవలం తన సొంత బ్రాండ్ పేరుతో నేరుగా మార్కెట్లో వినియోగదారులకు మాత్రమే నెయ్యిని అమ్ముతుంది. లేని సప్లైని ఉన్నట్టుగా చూపించడం సాక్షి పత్రిక విజ్ఞతకే వదిలేస్తున్నాం. హెరిటేజ్ వెబ్‌సైట్ నుండి ఒక ఫోటోను తీసుకుని, అందులో ఒక కాలమ్‌ను ఉద్దేశపూర్వకంగా తొలగించి (ఎడిట్ చేసి) సాక్షి ప్రచురించింది. ఇందాపూర్ డైరీ అనేది హెరిటేజ్ సంస్థకు కేవలం ఒక 'కో-మాన్యుఫ్యాక్చరింగ్' లొకేషన్ మాత్రమే. అక్కడ కేవలం స్కిమ్డ్ మిల్క్ పౌడర్, చీజ్, పన్నీర్ వంటివి మాత్రమే తయారవుతాయి. అక్కడ నెయ్యి తయారీ అసలు జరగదు. ఈ నిజాన్ని దాచిపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. హెరిటేజ్‌కు 22 యూనిట్లు ఉన్నాయని సాక్షి రాసింది, కానీ వాస్తవానికి ఉన్నవి 15 సొంత యూనిట్లు మాత్రమే. ఇవన్నీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, హర్యానా, మహారాష్ట్ర, తమిళనాడులో విస్తరించి ఉన్నాయి. వీటి వివరాలన్నీ సంస్థ వెబ్‌సైట్‌లో అత్యంత పారదర్శకంగా ఉన్నాయి. ఇందాపూర్ డైరీ (సోనాయ) అనేది దేశంలోనే అతిపెద్ద డైరీలలో ఒకటి. ఆసియాలోనే అతిపెద్ద స్ప్రే డ్రయర్ ప్లాంట్ వీరి సొంతం. బ్రిటానియా, హిందుస్థాన్ యూనిలివర్, పతంజలి వంటి అంతర్జాతీయ కంపెనీలే వీరి కస్టమర్లు. ఇలాంటి దిగ్గజ సంస్థను తక్కువ చేసి చూపుతూ సిండికేట్ ఆరోపణలు చేయడం హాస్యాస్పదం.

**నెయ్యి ధరల విశ్లేషణ**

ద్రవ్యోల్బణం కారణంగా దేశవ్యాప్తంగా నెయ్యి ధరలు పెరిగాయనే కనీస జ్ఞానం సాక్షి పత్రికకు లేదు. 2014-19 మధ్య: మార్కెట్ ధర ₹260 - ₹400 లోపు ఉంది. 2020-22 మధ్య: ధర ₹600 - ₹650కి పెరిగింది. 2026 (ప్రస్తుతం): ₹600 నుండి ₹750 వరకు ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గణాంకాల ప్రకారమే ధరలు పెరుగుతుంటే,

# పూర్తి 'వందేమాతరం' పాడాల్సిందే :విజయసాయిరెడ్డి



**అమరావతి, ఫిబ్రవరి 13: లక్ష్యం న్యూస్**

ఇప్పటివరకు మనం పాడుతున్న వందేమాతరం గీతం సగమేనని తెలుసా?... అయితే పూర్తి గీతం ఎలా ఉంటుందో రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి తన ట్వీట్ లో పంచుకున్నారు. వందేమాతరం' పూర్తి గీతాన్ని తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంటూ ఆయన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటివరకు పాడిన సగం గీతం బానిసత్వానికి నిదర్శనమని, ఈ దుస్థితిని మార్చి పూర్తి 'వందేమాతరం' గీతాన్ని ఆలపించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతిఒక్కరూ సమర్థించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విజయసాయి తన అభిప్రాయాన్ని వివరిస్తూ, "విదేశీ పాలకులు వెళ్లిపోయినా, విదేశీ మతాలు మన మధ్యే మిగిలిపోయాయి. అవి మన సంస్కృతిపై పరిపాలన చేయాలని చూస్తున్నాయి. భారతదేశంలో పుట్టిన మనకు మనసు ఉండదా? ఇప్పటికీ బానిసత్వపు సంకెళ్లేనా?" అని ప్రశ్నించారు.గత 120 సంవత్సరాలుగా విదేశీ మతాల వారు ఏమనుకుంటారోనన్న భయంతోనే సగం 'వందేమాతరం' గీతాన్ని పాడామా..? అని ఆయన నిలదీశారు. "మన జాతీయ గేయంలో మన అమ్మవార్ల పేర్లు ఉండకూడదా?" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుస్థితిని మార్చి, పూర్తి 'వందేమాతరం' గీతాన్ని పాడాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అందరూ స్వాగతించాలని విజయసాయిరెడ్డి కోరారు.

## పాలక మండళ్లు బాధ్యతగా ఉంటే
# ఆలయాల్లో అపచారాలు జరగవు

- గత పాలక మండలి బాధ్యతగా వ్యవహరిస్తే తిరుమలలో అపచారాలు జరిగేవి కాదు
- గతంలో జరిగిన తప్పులు పునరావృతం కారాదు
-రాజకీయాలకు అతీతంగా దేవాలయాలను పరిరక్షించుకోవాలి
- కూటమి ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి, ధర్మ పరిరక్షణకు కట్టుబడి ఉంటుంది
- శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ మార్గాన్ని వర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్




**అమరావతి, ఫిబ్రవరి 13: లక్ష్యం న్యూస్**

పాలక మండళ్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తే దేవాలయాల్లో అపచారాలు జరగవని, రాజకీయాలకు అతీతంగా దేవాలయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత పాలక మండళ్లపై ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమలలోనే ఎన్నో అపచారాలు జరిగాయన్నారు. నాటి పాలక మండలి బాధ్యతగా వ్యవహరిస్తే తప్పులు జరిగేవి కాదని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ఆలయ పాలక మండళ్లు గత ప్రభుత్వంలో జరిగిన తప్పులు, అపచారాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నూతనంగా నిర్మించిన శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ రోడ్డును వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నుంచి వర్చువల్ గా శుక్రవారం ఉదయం ప్రారంభించారు. సుమారు రూ. 10 కోట్ల అంచనా వ్యయంతో గిరి ప్రదక్షణ రోడ్డును నిర్మించారు. రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి గారు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే శ్రీ బొజ్జల సుధీర్ రెడ్డి గారు, తిరుపతి ఎమ్మెల్యే శ్రీ ఆరణి శ్రీనివాసులు గారు, దేవాదాయ శాఖ కార్యదర్శి డాక్టర్ హరి జవహర్ లాల్ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "మన ఆలయాలు నాగరికతకు చిహ్నాలు. మన కళలు, మన వారసత్వం, మన సంస్కృతి, ధర్మ పరిరక్షణ ఆలయాలతో ముడిపడి ఉన్నాయి. అరుణాచలంలో గిరిప్రదక్షణ చేస్తారు అని తెలుసు. నాకు గిరిప్రదక్షణ చేయాలని చాలా కోరిక ఉంది. దేవాదాయ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారి ఆహ్వానం మేరకు, భక్తుల కోరిక మేరకు త్వరలో శ్రీకాళహస్తి క్షేత్రాన్ని సందర్శించి కచ్చితంగా స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటాను. శివరాత్రికి రెండు రోజుల ముందు ఈ శ్రీకాళహస్తి గిరి ప్రదక్షణ మార్గాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉంది. గత ప్రభుత్వం ఆలయాల పరిరక్షణ అంశాన్ని చాలా నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత దేవాదాయ మంత్రిగా శ్రీ రామనారాయణ రెడ్డి గారు బాధ్యతలు స్వీకరించాక ఆలయాల పరిరక్షణను ఎంతో బాధ్యతగా ముందుకు తీసుకువెళ్తున్నాం. నిరాదరణకు గురైన ఎన్నో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నారు. భక్తులు కోరుకుంటే ఏజెన్సీలో కూడా ఆలయాలు నిర్మించాలన్న ఆయన గొప్ప సంకల్పానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

**- శివరాత్రి తర్వాత గిరిప్రదక్షణ మార్గంలో మొక్కలు నాటుతాం**

శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ మార్గంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో రూ. 10 కోట్లు వెచ్చించి సిమెంటు రోడ్డు నిర్మించాం. 22 కిలోమీటర్ల గిరి ప్రదక్షణ మార్గాన్ని మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

## కూటమి ప్రజాప్రతినిధులకు కుటుంబ సమేతంగా..
# మంత్రి లోకేశ్ ఆత్మీయ విందు



**అమరావతి: ఫిబ్రవరి 13 లక్ష్యం న్యూస్**

లోక్ సభ నియోజకవర్గాల వొంగా కూటమి పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులను కుటుంబ సభ్యులతో సహా ఇంటికి ఆహ్వానించి విందుతో గౌరవించే కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు.. మంత్రి నారా లోకేశ్. మచిలీపట్నం లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో గురువారం రాత్రి ఆయన విందు సమావేశంలో పాల్గొన్నారు. ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యులందరినీ లోకేశ్ పేరుపేరునా పలకరించారు. వారితో కలసి భోజనం చేశారు. రాజకీయ చర్చలకు తావులేకుండా కుటుంబ ఆత్మీయ సమ్మేళనంలా దీన్ని నిర్వహించారు. ఇంటికి వచ్చిన ఆడపడుచులకు మంగళగిరి చేనేత పట్టుచీరలు బహూకరించారు. ప్రజాప్రతినిధులు వారి నియోజకవర్గాల పనులకు సంబంధించి ఇప్పటిదాకా తనకు ఇచ్చిన వినతుల్లో ఎన్ని పరిష్కరించారు, మిగతావి ఏ దశలో ఉన్నాయి, పరిష్కరించలేకపోతే అందుకు కారణాలేంటి? తదితర వివరాలతో లోకేశ్ వారికి నివేదికలు అందజేశారు. ఈ సమ్మేళనంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, కాగిత కృష్ణప్రసాద్, మండలి బుద్ధప్రసాద్, వర్ల కుమారాజా, బోడే ప్రసాద్, జీవీ ఆంజనేయులు కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతుండటంతో ఎంపీ బాలశౌరి, అమెరికా పర్యటనలో ఉన్నందున గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హాజరు కాలేదు.

# సంపాదకీయం

# ఇండియాలో రైట్‌టు రీకాల్ సాధ్యమేనా

ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా పార్లమెంటులో రైట్ టు రీకాల్ ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెట్టారు. ఇది భారత రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. ఎన్నికైన ప్రతినిధి తన విధుల్లో విఫలమైతే లేదా ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తే, పదవీకాలం ముగియక ముందే వారిని వెనక్కి పిలిచే అధికారం ఉండాని ఈ బిల్లు పెట్టారు. ఈ అధికారం ప్రజాస్వామ్యానికి నిజంగా మేలు చేస్తుందా? లేదా అస్థిరతకు దారితీస్తుందా?భారత ప్రజాస్వామ్యంలో ఓటరుకు ఐదేళ్లకోసారి మాత్రమే తన తీర్పును తెలిపే అవకాశం ఉంటుంది. పార్లమెంటులో ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా 'రైట్ టు రీకాల్' అంశాన్ని లేవనెత్తారు. పనితీరు బాలేని ప్రజాప్రతినిధులను ఐదేళ్ల పాటు భరించాల్సిన అవసరం లేదని, వారిని మధ్యలోనే తొలగించే అధికారం ఓటర్లకు ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. అమెరికా, స్విట్జర్లాండ్ సహా ప్రపంచంలోని 24 దేశాల్లో రైట్ టు రీకాల్ అమలులో ఉందని గుర్తుచేశారు. భారతదేశంలో కూడా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే ఈ విధానం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ గ్యాప్‌లో ఎన్నికైన ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో లేకపోయినా, అవినీతికి పాల్పడినా ఓటరు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటారు. రాఘవ్ చద్దా వాదన ప్రకారం, రైట్ టు రీకాల్ అమలులోకి వస్తే ప్రజాప్రతినిధుల్లో జవాబుదారీతనం పెరుగుతుంది. ప్రజల పట్ల నిర్లక్ష్యంగా ఉండేవారికి ఇది ఒక హెచ్చరికగా మారుతుంది. ఇది ఓటరును కేవలం ఐదేళ్లకోసారి ఓటు వేసే యంత్రంగా కాకుండా, నిరంతరం పర్యవేక్షించే శక్తిగా మారుస్తుంది.సిద్ధాంతపరంగా ఇది అద్భుతంగా అనిపించినప్పటికీ, క్షేత్రస్థాయిలో దీని అమలు అనేక సవాళ్లతో కూడుకున్నది. భారత్ వంటి బహుళ పార్టీలు, తీవ్రమైన రాజకీయ వైషమ్యాలు ఉన్న దేశంలో ఈ చట్టం రాజకీయ కక్షసాధింపున కు ఆయుధంగా మారే ప్రమాదం ఉంది. ఓడిపోయిన అభ్యర్థులు లేదా ప్రత్యర్థి పార్టీలు నిరంతరం రీకాల్ పిటిషన్లతో పాలనను స్తంభింపజేసే అవకాశం ఉంది. ఇది దేశంలో నిరంతరం ఎన్నికల వాతావరణాన్ని సృష్టించి, అభివృద్ధి పనులను పక్కదారి పట్టించవచ్చు. అలాగే, ఒక ఎన్నిక నిర్వహణకు అయ్యే భారీ ఖర్చును దేశ ఆర్థిక వ్యవస్థ పదే పదే భరించడం కష్టసాధ్యం.అమెరికాలోని కొన్ని రాష్ట్రాలు, స్విట్జర్లాండ్, కెనడా వంటి దేశాల్లో ఈ విధానం పాక్షికంగా అమల్లో ఉంది. జయప్రకాష్ నారాయణ్ వంటి వారు గతంలోనే దీని గురించి గళమెత్తారు. అయితే, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఈ విధానాన్ని తీసుకురావాలంటే ఓటరు చైతన్యం చాలా అవసరం.మరో వైపు 10 మార్చి 2017న ఎంపీ వరుణ్ గాంధీ, ఎన్నికైన ఎంపీల, ఎమ్మెల్యేల పనితీరు సంతృప్తికరంగా లేకపోతే, ప్రజలు ఆ ప్రజాప్రతినిధులను పదవి నుంచి తొలగించేలా చట్టం చేసేందుకు 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలో సవరణను ప్రతిపాదిస్తూ లోక్‌సభలో ఒక ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టారు.ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రకారం, ఎంపీలు, ఎమ్మెల్యేలకు ఓటు వేసిన వారిలో 75% మంది వారి పనితీరు పట్ల సంతృప్తి చెందకపోతే, ఎన్నికైన రెండేళ్లలోపు వారిని రీకాల్ చేయవచ్చు. ఇందుకోసం ఎన్నికల తర్వాత కనీసం రెండు సంవత్సరాల వ్యవధి తర్వాత నియోజకవర్గంలోని ఏ ఓటరు అయినా స్పీకర్ ముందు పిటిషన్ దాఖలు చేయడం ద్వారా రీకాల్ ప్రక్రియను ప్రారంభించవచ్చు. ఈ రీకాల్ పిటిషన్ పై ఆ నియోజకవర్గంలోని మొత్తం ఓటర్లలో కనీసం నాలుగో వంతు మంది సంతకం చేయాలి. స్పీకర్ పిటిషన్ యొక్క ప్రామాణికతను పరిశీలించిన తర్వాత, ఓటర్ల సంతకాలను ధృవీకరించడానికి స్పీకర్ దానిని ఈసీఐకి బదిలీ చేస్తాడు. స్పీకర్ నుండి రీకాల్ పిటిషన్ అందిన తర్వాత, ఎన్నికల కమిషన్, రీకాల్ పిటిషన్‌పై సంతకాల ప్రామాణికతను కోసం ధృవీకరణ ప్రక్రియను ప్రారంభించి, దీనిని ఒక నిర్దిష్ట వ్యవధిలోపు పూర్తి చేయాలి. అనంతరం రీకాల్ ప్రక్రియను నిర్వహిస్తుంది. దీనికోసం ఎంపీ లేదా ఎమ్మెల్యే నియోజకవర్గంలోని పది ప్రాంతాల్లో రీకాల్ పిటిషన్‌పై ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలి. రీకాల్ పిటిషన్‌కు అనుకూలంగా సదరు ప్రజాప్రతినిధి ఎన్నికల్లో పొందిన ఓట్లలో కనీసం 3/4 వంతు ఓట్లు వస్తే రీకాల్ పిటిషన్ విజయవంతమైందని భావిస్తారు అంటే సదరు ప్రజాప్రతినిధిని పదవి నుండి తొలగిస్తారు, ఆ తర్వాత ఈసీఐ ఆ నియోజకవర్గంలో ఉప ఎన్నికను నిర్వహించాలి. కుల, మత సమీకరణాలతో ఓట్లు పడే మన దగ్గర, రీకాల్ ప్రక్రియ కూడా కుల రాజకీయాల చుట్టూ తిరిగే ప్రమాదం లేకపోలేదు.రాఘవ్ చద్దా డిమాండ్ చేస్తున్న ఈ హక్కు ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేసే అవకాశం ఉన్నప్పటికీ, దీనికి కఠినమైన నిబంధనలు ఉండాలి. ఉదాహరణకు, కనీసం మూడేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాతే రీకాల్‌కు అనుమతించడం, మెజారిటీ ఓటర్లు సంతకాలు చేస్తేనే ప్రక్రియ మొదలుపెట్టడం వంటి రక్షణ కవచాలు ఉండాలి. రైట్ టు రీకాల్ అనేది ప్రజాస్వామ్య పరిణామ క్రమంలో ఒక గొప్ప అడుగు కావచ్చు, కానీ అది అరాచక రాజకీయాలకు దారి తీయకుండా చూడటం చట్టసభల బాధ్యత. ప్రస్తుతం ప్రైవేటు మెంబర్ బిల్లు వలన.. ప్రజల్లో చర్చ జరుగుతోంది. ఇది ఒకందుకు మంచిదే.ప్రైవేట్ మెంబర్ బిల్లులు చాలా అరుదుగా చట్టాలుగా మారతాయి. సుమారు గత 45 ఏళ్లలో, ఒక్క ప్రైవేట్ మెంబర్ బిల్లు కూడా పార్లమెంటులో ఆమోదం పొందలేదు. పార్లమెంటు ఆమోదించిన చివరి ప్రైవేట్ మెంబర్ బిల్లు సుప్రీంకోర్టు (క్రిమినల్ అప్పీలేట్ అధికార పరిధి విస్తరణ) బిల్లు, 1968. ఇది 09 ఆగస్టు 1970న చట్టంగా మారింది. 1952 నుండి ఇప్పటివరకు కేవలం 14 ప్రైవేట్ మెంబర్ బిల్లులు మాత్రమే చట్టాలుగా మారాయి. పార్లమెంటులో ఆమోదం పొందిన ప్రైవేట్ మెంబర్ బిల్లులకు సంబంధించిన మరింత సమాచారం కోసం ఇక్కడ ఉ ఇక్కడ చూడండి.చివరగా, 'రైట్ టు రీకాల్' బిల్లును మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టనుందని ఎలాంటి విశ్వసనీయ రిపోర్ట్స్ లేవు. గతంలో 'రైట్ టు రీకాల్' బిల్లును ఇద్దరు ఎంపీలు ప్రైవేట్ మెంబర్ బిల్లులగా ప్రవేశపెట్టగా అవి పార్లమెంట్ ఆమోదం పొందలేదు.

## హెరిటేజ్ మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్న వైసీపీ

(మొదటిపేజీ తరువాయి )

అప్పట్లో తక్కువ ధరకు ఇచ్చిన పాత రేట్లను ఇప్పుడు ఎక్కువ ధరకు కోట్ చేస్తున్నారని చెప్పడం కేవలం రాజకీయ కుట్ర. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం 2020-22 మధ్య కాలంలో దేశంలో నెయ్యి ధర ₹600 నుండి ₹650 మధ్య ఉంది. కానీ కొన్ని సంస్థలు (ఏఆర్ డైరీ వంటివి) కేవలం ₹360కే టీటీడీకి సరఫరా చేశాయంటే, అది ఎంత నాణ్యత లేని 'సింతటిక్ నెయ్యి' అయి ఉంటుందో ప్రజలే ఆలోచించాలి. తక్కువ ధరకే ఇస్తున్నారంటే అది గొప్పతనం కాదు, భక్తుల నమ్మకంతో ఆడుకోవడమే. 10 ఏళ్ల క్రితం ₹300 ఉన్న వస్తువు ఈరోజు కూడా అదే ధరకు ఎలా వస్తుంది? పదేళ్లలో టూత్ బ్రష్ నుంచి వాడే సబ్బు వరకు అన్నిటి ధరలు పెరిగాయి. నెయ్యి ధర కూడా 2026 నాటికి ₹750కి చేరింది. ఇందాపూర్ డైరీ అప్పట్లో ₹300కి ఇచ్చి, ఇప్పుడు ₹658 కోట్ చేసిందంటే అది పెరిగిన ఉత్పత్తి ఖర్చుల వల్లే. దీనిని దోపిడీగా చిత్రీకరించడం అజ్ఞానమే. సాక్షి ఓనర్ జగన్ మోహన్ రెడ్డి గారి సొంత సంస్థ భారతీ సిమెంట్ 2014లో బస్తా ₹250కి అమ్మితే, ఈరోజు ₹430కి ఎందుకు అమ్ముతున్నారు? మీ ఖర్చులు పెరిగినప్పుడు రేటు పెంచడం తప్పు కానప్పుడు, డైరీ రంగంలో రేట్లు పెరగడం తప్పు ఎలా అవుతుంది? హెరిటేజ్ సంస్థకు టీటీడీకి నెయ్యి సరఫరా చేసే అలవాటే లేదు. అలాంటప్పుడు సిండికేట్ ఎందుకు ఫామ్ చేస్తుంది? నిజానికి 2019-24 మధ్య సిమెంట్ ధరలను కార్టెల్‌గా మార్చి దోచుకున్నది ఎవరో అందరికీ తెలుసు. నష్టాల్లో ఉన్న సాక్షి పత్రికకు ప్రభుత్వ ప్రకటనల ద్వారా ప్రజా ధనాన్ని మళ్లించి ₹600 కోట్లకు పైగా ఎలా దోచుకున్నారో బ్యాలెన్స్ షీట్లు చూస్తే అర్థమవుతుంది. దేశంలో సాక్షి కంటే 5 రెట్లు పెద్దవైన దైనిక్ జాగరణ్, దైనిక్ భాస్కర్ వంటి పత్రికల మార్కెట్ క్యాప్ ₹1500 కోట్లే ఉంటే, 2008లోనే సాక్షికి ₹3500 కోట్ల వాల్యుయేషన్ ఎలా వచ్చింది? ఇది క్విడ్ ప్రో కో కాదా? మనీ లాండరింగ్, షెల్ కంపెనీల ద్వారా వ్యాపారాలు చేసేవారికి, నిజాయితీగా వ్యాపారం చేసే హెరిటేజ్ వంటి లిస్టెడ్ కంపెనీల విలువ తెలియదు. సాక్షి ఓనర్ పార్టీలోనే డైరీ వ్యాపారం చేసే నాయకులు బొల్లా బ్రహ్మనాయుడు గారు వంటి వారు ఉన్నారు. గతంలో తిరుమల డైరీని మల్టీనేషనల్ కంపెనీకి అమ్మేసి, ఇప్పుడు 'వల్లభ' పేరుతో వ్యాపారం చేస్తున్నారు. ఈరోజు మార్కెట్‌లో తిరుమల, వల్లభ నెయ్యి ధరలు లీటరుకు ₹600 నుండి ₹675 వరకు ఉన్నాయి. మీ నాయకుల కంపెనీలే ఈ రేట్లకు అమ్ముతుంటే, హెరిటేజ్‌పై అవాస్తవాలు ప్రచురించడం మీ ద్వంద్వ నీతికి నిదర్శనం కాదా? హెరిటేజ్ అంటే కేవలం ఒక వ్యాపార సంస్థ కాదు, అది నమ్మకానికి నిలువుటద్దం. ఇటీవల భువనేశ్వరి గారికి ఇన్స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ నుండి 'గోల్డెన్ పీకాక్' అవార్డు లభించింది. ఒక దక్షిణ భారత పారిశ్రామికవేత్తకు ఇలాంటి అత్యున్నత పురస్కారం రావడం గర్వకారణం. ఇది ఒక లిస్టెడ్ కంపెనీ. ప్రభుత్వానికి సకాలంలో పన్నులు కట్టడంలోనూ, బ్యాంకుల అప్పులు తీర్చడంలోనూ ఈ సంస్థకు క్లీన్ రికార్డ్ ఉంది. పాలు పోసే వేలాది మంది రైతులకు ఒక్క రూపాయి కూడా బాకీ పడకుండా 'జీరో డ్యూస్' మెయింటైన్ చేస్తున్న ఏకైక సంస్థ హెరిటేజ్. గత 20 ఏళ్లుగా ఈ సంస్థలో పెట్టుబడి పెట్టిన వారికి ఏడాదికి సగటున 20-25% లాభం అందించిన చరిత్ర దీనిది. 2008లో కేవలం ₹300 కోట్ల విలువ లేని కంపెనీకి ₹3500 కోట్ల వాల్యుయేషన్ కట్టి క్విడ్ ప్రో కో ద్వారా నిధులు రాబట్టింది నిజం కాదా? గత ఐదేళ్లలో వందల కోట్ల ప్రభుత్వ ప్రకటనల ద్వారా సాక్షిని ఎలా పోషించారో అందరికీ తెలుసు. అధికారం పోగానే మీ బ్యాలెన్స్ షీట్లలో కోట్ల నష్టాలు ఎలా వస్తున్నాయి? మనీ లాండరింగ్, షెల్ కంపెనీల ఆరోపణలతో కోర్టుల చుట్టూ తిరుగుతున్న వారు.. నీతిగా వ్యాపారం చేసేవారిని విమర్శించడం హాస్యాస్పదం. అవాస్తవాలు రాస్తూ ఇప్పటికే పరువు నష్టం కేసుల్లో ఇరుక్కున్న సాక్షి యాజమాన్యానికి ఇదే మా హెచ్చరిక.

## విశాఖలో ఎన్ఐఎస్ కేంద్రం ఏర్పాటు కోరుతూ
# సీఎంను కలిసిన గణబాబు, రామకృష్ణ బాబు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 13 : (లక్ష్యం ప్రతినిధి)**

ఈ రోజు అసెంబ్లీ సమావేశం అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ప్రభుత్వ విప్, విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పేతకం శెట్టి గణబాబు, విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విశాఖపట్నంలో భారత ప్రభుత్వ సహకారంతో జాతీయ క్రీడా సంస్థ (ఎన్ఐఎస్) కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కేంద్రం ఏర్పాటు వల్ల యువతకు ప్రపంచ స్థాయి శిక్షణ, కోచింగ్, క్రీడా విజ్ఞాన సదుపాయాలు



అందుబాటులోకి వచ్చి క్రీడా ప్రతిభ మరింతగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఇది ఆంధ్రప్రదేశ్ యువతతో పాటు దేశ క్రీడాభివృద్ధికి కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. విశాఖపట్నంలో ఎన్ఐఎస్ కేంద్రం స్థాపనకు భారత ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా విశాఖపట్నంలో రానున్న మెట్రో రైల్ ప్రాజెక్టు మౌలిక సదుపాయాల (ఇన్‌ఫ్రా) అంశాలపై కూడా చర్చించారు. మెట్రో ప్రాజెక్టుకు అవసరమైన మౌలిక వసతులు, సాంకేతిక అంశాలపై సలహాలు నివేదిస్తూ వివరించారు.

# సంక్షేమం- అభివృద్ధి సమతూకం

(మొదటిపేజీ తరువాయి )

భాగస్వామ్య సదస్సులో రూ.13.5 లక్షల కోట్ల పెట్టుబడులు 610 ఎంఓయులు చేసుకున్నాం. మొత్తంగా రూ.20 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 23 లక్షల ఉద్యోగాలు వస్తాయి. 20 లక్షల ఉద్యోగాలను ఐదేళ్లలో ఇస్తామన్న హామీని నిలబెట్టుకుంటాం."అని సీఎం స్పష్టం చేశారు.

### 24 గంటల్లో ధాన్యం కొనుగోళ్లకు చెల్లింపులు జరుపుతున్నాం...

"గత పాలకులు సమర్ధంగా నీటి నిర్వహణ చేపట్టలేదు. ఎన్టీఆర్ హంద్రీనీవా, గాలేరు-నగరి, తెలుగు గంగ లాంటి ప్రాజెక్టులతో రాయలసీమలో ప్రాజెక్టులు చేపట్టారు. వచ్చే మూడేళ్లలో ఉత్తరాంధ్రలోని అన్ని ప్రాజెక్టులనూ పూర్తి చేస్తాం. పోలవరం- వంశ ధారను లింక్ చేస్తాం. ఎడమ కాలువ ద్వారా ఈ ఏడాది అనకాపల్లి వరకూ నీటిని తీసుకెళ్తాం. హంద్రీనీవా కాలువలను పూర్తి చేసి కుప్పం వరకూ నీళ్లు తీసుకువెళ్లాం. చెరువులు నింపాం. రాయచోటికి కూడా నీరు తీసుకెళ్తాం. గాలేరు నగరి ద్వారా వచ్చే ఏడాది కడపకూ నీళు పారిస్తాం. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎమ్మెల్యేలు కూడా ప్రత్యక్షంగా చూడాలని కోరుతున్నాను. గత పాలకులు రాజకీయ కక్షతో పోలవరాన్ని గోదాట్లో ముంచేశారు. డయాఫ్రాం వాల్ ధ్వంసం చేశారు. ఇప్పుడు రూ. 1000 కోట్లతో మళ్లీ డయాఫ్రాం వాల్ నిర్మిస్తున్నాం. పోలవరం ప్రాజెక్టును 2027 జూన్ నెలలోగా జాతికి అంకితం చేస్తాం. ఏటా 3500 టీఎంసీల గోదావరి వరద జలాలు సముద్రంలోకి వృధాగా పోతున్నాయి. అందులో 200 టీఎంసీల నీటిని నల్లమల సాగర్ కు తరలిస్తాం. ఈ ప్రాజెక్టుకు తెలంగాణా అభ్యంతరం చెప్పటం సరికాదు. తెలుగు జాతిగా రెండు రాష్ట్రాలూ నీటిని సద్వినియోగం చేసుకోవాలి. అవసరమైతే ఈ అంశాన్ని సంప్రదింపుల ద్వారా ఓ నిర్ణయానికి రావచ్చు. ఒకటి రెండు అంశాలు పరిష్కారం అయితే కూర్చుని మాట్లాడు కుందామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ప్రతిపాదించారు. నల్లమల సాగర్ ప్రాజెక్టుకు అడ్డుపడటం సరికాదు. రూ. 1 లక్ష కోట్లతో రాయలసీమను ఉద్యాన హబ్ గా తయారు చేస్తాం. రూ.30 వేల కోట్ల మేర ప్రభుత్వ నిధులు... రూ.70 వేల కోట్లు ప్రైవేటు పెట్టుబడులతో సీమలో హార్టీకల్చర్ అభివృద్ధి చేస్తాం. ప్రస్తుతం ఏడాదికి 400 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా పండ్ల ఉత్పత్తి జరుగుతోంది. భవిష్యత్తులో 1000 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పత్తులకు కేంద్ర స్థానంగా రాయలసీమ ఎదుగుతుంది. అక్వా కల్చర్ గత పాలనలో ఒడిదుడుకులు ఎదుర్కొంది. రూ.1.50 యూనిట్ చొప్పున విద్యుత్ ను ఆక్వాకు ఇస్తున్నాం. ప్రపంచంలోనే అత్యుత్తమ ఆక్వా కల్చర్ హబ్ గా మన ప్రాంతం తయారవుతుంది. ధాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లో డబ్బులు చెల్లించింది కూడా కూటమి ప్రభుత్వమే. కోకోనట్, కోకో, కాఫీ లాంటి పంటలపై కేంద్రం దృష్టి సారించింది. దీనిపై మరింత శ్రద్ధ పెట్టి వ్యాల్యూ అడిషన్ చేసేలా చర్యలు తీసుకుంటాం. ఏపీలో రైతుల ఆత్మహత్యలను నివారించేలా చర్యలు చేపడుతున్నాం. ప్రతీ ఘటననూ ఆడిట్ చేయిస్తాం. విద్యార్ధులు కూడా ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు ఎదుర్కోవాలి. ఆత్మహత్యలు దేనికీ పరిష్కారం కాదు."అని సీఎం చెప్పారు.

### హెలిపాడ్ కోసం భూమి ఇవ్వలేదని వివాదంలోకి నెట్టేశారు...

"లాజిస్టిక్స్ రంగంలో పెనుమార్పులు సాధించేలా నిర్ణయం తీసుకుంటున్నాం. రైల్వే రంగంలో రూ.3 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు చేపట్టేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. రెండేళ్లలో ఇచ్చాపురం నుంచి దిగువ వరకూ నాలుగు లేన్ల ట్రాక్ వచ్చే అవకాశం ఉంది. తద్వారా కార్గో, ప్రయాణికుల మార్గాలు విస్తృతం అవుతాయి. జాతీయ రహదారులు కూడా పెద్దఎత్తున నిర్మించేలా కేంద్రం ప్రాజెక్టులు ప్రతిపాదించింది. డబుల్ ఇంజన్ సర్కారులో ట్రిబుల్ ఫలితాలు వచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులను రూ.4 వేల కోట్లతో అనుసంధానిస్తున్నారు. విద్యుత్ రంగాన్ని గత పాలకులు విధ్వంసం చేశారు. గత పాలకులు రూ. 32,166 కోట్ల భారాన్ని వినియోగదారులపై మోపారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల విద్యుత్ వాడకుండానే సోలార్, విండ్ ప్రాజెక్టుల్లో రూ.9 వేల కోట్లు కట్టాల్సి వచ్చింది. ఫ్యూయల్ సర్చార్జి భారం రూ.12,617 కోట్ల మేర వేశారు. మొత్తంగా రూ. 1,22,422 కోట్లను గత ప్రభుత్వం విద్యుత్ బకాయిలు పెట్టి పోయింది. 78 నుంచి 90 శాతం మేర కరెంటు ఛార్జీల భారం ప్రజలపై వేశారు. మేం విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పాం దానికి కట్టుబడి ఉన్నాం. రూ.4,860 కోట్ల ట్రూ అప్ భారాన్ని ప్రభుత్వమే భరిస్తోంది. వచ్చే మూడేళ్ల లోనూ విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇస్తున్నాం. గత పాలనలో ల్యాండ్ రికార్డులన్నీ అస్తవ్యస్తం చేసేశారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భూ వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులే మాకు అందాయి. అడిగిన భూములు ఇవ్వకపోతే వాటిని 22ఏలో పెట్టేశారు. చట్టాలు చేసిన ముఖ్యమంత్రే నాడు చట్టవ్యతిరేక కార్యక్రమాలు పాల్పడ్డారు. బాధితులు ఇంక ఎవరికి చెప్పుకుంటారు...? తాడేపల్లి ప్యాలస్ సమీపంలో హెలిప్యాడ్ కట్టడం కోసం ఓ భూమి అడిగారు. ఆ భూమి ఇవ్వకపోతే బలవంతంగా 22ఏలో పెట్టేశారు. గత పాలకులు రూ.33 లక్షలతో హెలిపాడ్, అప్రోచ్ రోడ్ నిర్మాణం కోసం జీవో ఇచ్చేశారు. మదనపల్లిలోని ఆర్డీఓ ఆఫీసులో రెవెన్యూ రికార్డులు తగులబెట్టారు. వాళ్లు చేసిన పాపం కడగడానికే ఏడాది సమయం పట్టింది. 2026లో ఈ రెవెన్యూ రికార్డులన్నీ ప్రక్షాళన చేసి రాజ ముద్రతో పాస్ పుస్తకాలు జారీ చేస్తాం. ప్రతీ ఒక్కరి భూమికి భద్రత ఇచ్చేలా కార్యాచరణ చేపడుతున్నాం. గత పాలకులు ఇసుకను కూడా దోపిడీ చేశారు. దానిని పరిష్కరిస్తూ ఉచిత ఇసుక పాలసీని పటిష్టంగా అమలు చేస్తున్నాం. మద్యం వ్యవహారంలోనూ ప్రజల ప్రాణాలను పణంగా పెట్టారు. రూ.3200 కోట్ల మేర మద్యం కుంభకోణానికి పాల్పడ్డారు. ఏపీలో గత పాలనలో జరిగిన మద్యం స్కాంపై కోర్టులు కూడా సీరియస్ అయిన పరిస్థితి. మెరుగైన మద్యం పాలసీ తెచ్చాం. హోలో గ్రామ్, బ్యాచ్ నెంబర్ సహా భద్రతా ఫీచర్లతో ఎక్కడా నకిలీకి ఆస్కారం లేకుండా చేస్తున్నాం." అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

### వాళ్ల పాపాల బురదను వేరే వారికి అంటిస్తారు

"శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ లేదు. రాజకీయ ముసుగులో కొందరు నేరాలకు పాల్పడుతున్నారు. తిరుపతి లడ్డూ వ్యవహారం చాలా సున్నితమైన అంశం. కొందరు కావాలని దేవుడి పవిత్రతను, భక్తుల మనోభావాలు దెబ్బతీయాలని ప్రయత్నించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులు ఒక్కసారైనా శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించు కోవటం ఆనవాయితీ. జరిగిన తప్పులను చెప్పక పోతే అక్రమార్కులు తప్పే జరగలేదని బుకాయిస్తారు. టీటీడీ సహా అన్ని దేవాలయాల్లో పవిత్రతను కాపాడేందుకు కూటమి ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుంది. కల్తీ నెయ్యి సరఫరా చేసిందే కాక.. ఆ వివాదంలోకి హెరిటేజ్ సంస్థను తీసుకు వచ్చారు. వివేకా హత్య కేసు ఘటనలో ఎన్ని నాటకాలు ఆడారు. సాక్షి పత్రికలో నారాసుర రక్త చరిత్ర అని రాశారు. వాళ్లు చేసిన నేరాన్ని తప్పించుకోవడానికి ఇతరులపై నెట్టేసే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. కల్తీ నెయ్యి వ్యవహారాన్ని హెరిటేజ్ సంస్థకు ముడిపెట్టి ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు. హెరిటేజ్ అనేది ఫ్యామిలీ బిజినెస్. లైవ్ లీ హుడ్ కింద వ్యాపారం చేస్తున్నారు. బ్రాండ్ దెబ్బతీసేలా ఆ పత్రికలో అవాస్తవ కథనాలు ప్రచురిస్తున్నారు. గతంలో రాయలసీమ ఫ్యాక్షన్లో భాగంగా కక్ష తీర్చుకునేందుకు చీనీ చెట్లను నరికి వేసేవారు. ప్రత్యర్ధులను ఆర్ధికంగా దెబ్బ తీయాలనేది ఫ్యాక్షనిస్టులకు అలవాటు. దాంతో ప్రత్యర్ధులు తీవ్రంగా నష్ట పోయే పరిస్థితి. ఇప్పుడు ఇలాంటి వ్యవహారాన్నే వాళ్లు నడిపిస్తున్నారు. 2047 స్వర్ణాంధ్ర విజన్ ద్వారా ఏపీని అగ్రస్థానంలో నిలిపేలా ప్రణాళికలు చేశాం. పది సూత్రాల ద్వారా ఈ విజన్ ను సాధించేందుకు లక్ష్యాలు నిర్దేశించుకున్నాం. 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఏపీని తీర్చిదిద్దుతాం. 2047కు భారత్ నెంబర్ వన్ ఎకానమీగా ఉంటుంది. అందులో ఏపీ అగ్రస్థానానికి చేరుతుంది. అత్యధిక తలసరి ఆదాయం, జీవన ప్రమాణాలు ఉండాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. హెల్తీ, వెల్తీ హ్యాపీ ఏపీ అనే విధానం మాది. 2019-24 మధ్య ఏం జరిగిందో అంతా చూశాం. ప్రతీ ఐదేళ్లకూ తలసరి ఆదాయం రెట్టింపు అయ్యేలా ప్రణాళికలు చేపడుతున్నాం. మంత్రులు, ఎమ్మెల్యేలు అంతా ఈ అంశాలపై దృష్టి సారించాలి. పాలసీలు కూడా నిరంతరం సమీక్షించుకుంటూ ముందుకు సాగుదాం. ఈ రెండేళ్లలో సాధించిన విజయాలు మననం చేసుకుంటూ మరింత ఉన్నత లక్ష్యాల్ని నిర్దేశించుకుందాం. 11 సంఖ్యతో వైసీపీకి అవినాభావ సంబంధం ఉందని అనుకుంటున్నాను. అందుకే గవర్నర్ ప్రసంగిస్తుండగా సభలో అడ్డంకులు సృష్టించి వచ్చిన 11 నిమిషాలకు బయటకు వెళ్లిపోయారు."అని ముఖ్యమంత్రి అన్నారు.

## పాలక మండళ్లు బాధ్యతగా ఉంటే
# ఆలయాల్లో అపచారాలు జరగవు






(మొదటిపేజీ తరువాయి )

అటవీ శాఖ ఆధ్వర్యంలో గిరిప్రదక్షణ మార్గానికి ఇరు వైపులా మొక్కలు నాటే కార్యక్రమానికి శివరాత్రి బ్రహ్మోత్సవాల అనంతరం శ్రీకారం చుట్టబోతున్నాం. శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ ద్వారా ప్రతి భక్తుడికి కైలాసగిరి ప్రదక్షణ చేసిన పుణ్యఫలం దక్కాలని ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

**రూ. 40 కోట్లతో 22 ప్రధాన ఆలయాలకు రోడ్లు**

గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి మార్గ నిర్దేశకత్వంలో, ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రతి అడుగులో మన సనాతన ధర్మ ఔన్నత్యాన్ని పరిరక్షించేందుకు కృషి చేస్తూ.. ఆలయాలు, ఆలయాలకు వెళ్లే రోడ్లను అభివృద్ధి చేస్తున్నాం. ఆ ప్రక్రియలో భాగంగా దేవాదాయశాఖ సహకారంతో ఏలూరు జిల్లా ఐ.ఎస్. జగన్నాథపురంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయం ఉన్న కొండపైకి వెళ్లే ఘాట్ రోడ్డు రూ. 3 కోట్ల 70 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టాం. ప్రముఖ శైవ క్షేత్రం



కోటప్పకొండ పరిసరాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టాం. ఇటీవల కోటప్పకొండ నుంచి కొత్తపాలెం గ్రామం వైపు వెళ్లే రోడ్డును సుమారు రూ. 4 కోట్లతో తో నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చాం. వాడపల్లి ఏడువారాల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం గోదావరి కరకట్ట వెంబడి రోడ్డు నిర్మాణానికి రూ. 6 కోట్ల సాస్కీ నిధులు మంజూరు చేశాం. ఉపాధి హామీ పథకం, పంచాయతీరాజ్, సాస్కీ నిధులతో రూ. 40 కోట్లకు పైగా వెచ్చించి సుమారు 22 ప్రధాన దేవాలయాలకు రోడ్డు వసతి కల్పిస్తున్నాం. మరెన్నో చిన్న ఆలయాలకు రవాణా సౌకర్యాన్ని కూడా అభివృద్ధి చేస్తున్నాం. నూతన శ్రీకాళహస్తి ట్రస్ట్ బోర్డు ఆధ్వర్యంలో అరుణాచలం మాదిరి ప్రతి పౌర్ణమికీ ప్రత్యేకంగా శ్రీకాళహస్తి కైలాసగిరి ప్రదక్షణ నిర్వహించాలని సూచిస్తున్నాం. కూటమి ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికీ, సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు కట్టుబడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నుంచి వర్చువల్ గా తిరుపతి జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటేశ్వర్లు, శ్రీకాళహస్తి ఆలయ పాలక మండలి ఛైర్మన్ శ్రీ కొట్టే సాయి ప్రసాద్, రాష్ట్ర హస్త కళల నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కోలా ఆనంద్, తిరుపతి ఫారెస్ట్ కన్జర్వేటర్ శ్రీ సెల్వం, డీఎఫ్ఓ శ్రీ సాయిబాబా, శ్రీకాళహస్తి ఆలయ ఈవో శ్రీ బాపిరెడ్డి, ఆలయ పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

శనివారం 14-2-2026

# రెడ్డిగూడెంలో కోళ్ల వ్యర్థాలతో చేపల పెంపకం

**రెడ్డి గూడెం,ఫిబ్రవరి: 13 (లక్ష్యం ప్రతినిధి)**

ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కోళ్ల వ్యర్థాలతో చేపలు పెంచుతున్నారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కు సంబంధించినటువంటి అనుమతులు లేకుండా కోళ్ళ వ్యర్ధాలతో చేపలు పెంచుతూ చెరువు నీటిని కాలుష్యం చేస్తున్న ఇరిగేషన్ శాఖ వారు కానీ, మత్స్యశాఖ వారు కానీ, ఆరోగ్య సిబ్బంది మరియు తదితర అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావు తీస్తుందని గ్రామంలో కొందరు రైతులు చెప్పుకుంటున్నారు.చాపల పెంపకానికి కోళ్ల వ్యర్థాలను ఉపయోగిస్తూ ఇటు జనం ఆరోగ్యం, అటు పర్యావరణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం తీసుకొస్తున్నారు.చెరువుల వద్ద కోళ్ల వ్యర్థాలు వేయడం వలన వైరస్ విస్తరించి పరిసరాల్లో ఉన్న వారు పలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. ఈ చెరువుల చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ బోర్లలోనీ నీరు ఒక రకమైన వాసన వస్తున్నాయని పొలాల్లోకి వచ్చినప్పుడు మా బోరు నీరు మేము తాగలేకపోతున్నామని కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోళ్ల వార్థాలను చెరువులోని



చేపలకు ఆహారంగా వేయడాన్ని నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కానీ కోళ్ల వ్యర్థాలతో వ్యాపారం బాగా పుంజుకుంది . కొన్నిచోట్ల 3, నాలుగు రోజులు పాటు నిల్వ ఉంచి ఆ వ్యర్థాలను తరలించే క్రమంలో వాయు కాలుష్యం వెదజల్లుతుంది. వ్యర్థాలు తరలించే వాహనాలు వెళ్లిన మార్గంలో కనీసం 10 నుండి 20 నిమిషాల వరకు భరించలేని వాసనకు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. గతంలో చికెన్ దుకాణ దారులు కోళ్ల వర్గాలను వృధాగా పడేసేవారు. కానీ ఇప్పుడు కొంతమంది స్వార్థపరులు ఎక్కడెక్కడ నుంచో వచ్చి వాటిపై కన్ను వేసి ఈ వ్యర్థాలతో వ్యాపారం మొదలుపెట్టేశారు. రెడ్డిగూడెం మండలంలో కొత్త రెడ్డిగూడెం, కుదప, రుద్రవరం, కునపరాజు పర్వ, నరుకులపాడు. చెరువుల్లో పెంచుతున్న చేపలకు అర్థాలు వేస్తూ అధిక లాభాలు పొందుతున్నట్లు గ్రామ ప్రజలు చెబుతున్నారు. కావున ఇకనైనా అధికారులు కోళ్ల వ్యర్థాలు వాడే వారిపై నిఘ పెట్టి తగు చర్యలు చేపట్టి ప్రజల ఆరోగ్యాలతో పాటు పర్యావరణ పరిరక్షణ చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెరువుల్లో ప్రస్తుతం కోళ్ళ వ్యర్థాలతో పెంచిన చేపలను మార్కెట్లో విక్రయించకుండా సంబంధించిన అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## అపార ప్రజాస్పందన... ఆరోగ్య మహాయజ్ఞానికి శ్రీకారం... మెగా కంటి వైద్య శిబిరాన్ని

# ఘనంగా ప్రారంభించిన ముప్పిడి నాగేశ్వరరెడ్డి!






**రెడ్డిగూడెం,ఫిబ్రవరి: 13 (లక్ష్యం ప్రతినిధి)**

రెడ్డిగూడెంలో కంటి వైద్య సేవల కోసం ప్రజల వెల్లువడ శిబిర ప్రాంగణం కిటకిటలాడిందిరెడ్డిగూడెం గ్రామంలో శు క్రవారం ఉదయం సేవా వాతావరణం నెలకొంది. ఉచిత కంటి వైద్య శిబిరానికి 500 మందికి పైగా ప్రజలు తరలి రావడంతో ప్రాంగణం జనసంద్రంగా మారింది. మహిళలు, వృద్ధులు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరై వైద్య సేవలు పొందేందుకు నమోదు చేసుకున్నారు.ఈ మెగా శిబిరాన్ని వీచీ= ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి ఘనంగా ప్రారంభించారు. వేణుగోపాల్ రెడ్డి, బాబు, వెంకటేశ్వరరావు సుబ్బారెడ్డి, చందా, ప్రకాష్, లాజరు, అశోక్ రెడ్డి, రామిరెడ్డి, కరీముల్లా, శ్రీనివాసరెడ్డి, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ,వీచీ= ఫౌండేషన్ ఆధ్వర్యంలో"విద్యా సేవలు, వైద్య సేవలు నిరంతరం కొనసాగుతాయి. ప్రజల ఆరోగ్యం, పిల్లల భవిష్యత్తు మా ప్రాధాన్యత" అని స్పష్టం చేశారు.కంచి కామకోటి పీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో, శంకర కంటి ఆసుపత్రి వైద్య నిపుణుల సహకారంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని రెడ్డిగూడెం ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన కంటి వైద్యం అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వివరించారు.శిబిరంలో కంటి సంబంధిత అన్ని రకాల పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి ఉచిత చికిత్సలు, శస్త్రచికిత్సల కోసం ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ప్రజల అపార స్పందన ఈ సేవా కార్యక్రమానికి బలాన్నిచ్చిందని, ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో నిర్వహించేందుకు కృషి చేస్తామని నాగేశ్వరరెడ్డి తెలిపారు.రాజకీయ నాయకుడిగానే కాకుండా సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న నాయకత్వానికి ఈ శిబిరం మరో నిదర్శనంగా నిలిచింది.

## మహిళా దినోత్సవ వేడుకల్లో వాసవి క్లబ్ వనిత మచిలీపట్నం సందడి...

### - మహిళల ప్రతిభకు రంగుల వేదిక!




**మచిలీపట్నం ఫిబ్రవరి 13 లక్ష్యం న్యూస్**

వాసవి క్లబ్ వనిత మచిలీపట్నం ఆధ్వర్యంలో2026 అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన వేడుకలు కృష్ణా జిల్లా మచిలీపట్నంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. మహిళల ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం అందరి హృదయాలను ఆకట్టుకుంది.దేశంలోని వివిధ రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా మహిళలు అద్భుతమైన వేషధారణలతో వేదికపై మెరిశారు. రంగురంగుల దుస్తులు, సాంప్రదాయ ఆభరణాలు, ప్రత్యేక అలంకరణలతో పాల్గొన్న మహిళలు ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. ప్రతి రాష్ట్ర ప్రత్యేకతను చాటి చెప్పేలా చేసిన ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ వేదిక ద్వారా వందలాది మహిళలు ఒకచోట చేరి పరస్పరం పరిచయాలు పెంపొందించుకోవడంతో పాటు, వారిలో చైతన్యం, ఆత్మవిశ్వాసం, ఆనందం నింపే ప్రయత్నం చేశామని నిర్వాహకులు తెలిపారు. మహిళల ఐక్యత, సామర్థ్యం, సృజనాత్మకతకు ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచిందన్నారు.

## అవనిగడ్డ ఎమ్మెల్యేకు

# జిల్లా 1వ ర్యాంక్, స్టేట్ 11వ ర్యాంక్

- అత్యుత్తమ పనితీరుతో రాష్ట్ర స్థాయిలో ఉన్నత స్థానం అందుకున్న మండలి బుద్ధప్రసాద్
- మొత్తం పనితీరు, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సాధనలో ఏ-గ్రేడ్
- స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సాధనలో ఏ-గ్రేడ్
- మూడు విభిన్న రంగాల్లో టాప్ స్కోర్ సాధించి రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంక్



అవనిగడ్డ: నియోజకవర్గ పరిపాలన, అభివృద్ధిలో అవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అత్యుత్తమ పనితీరు కనబరిచి రాష్ట్ర స్థాయిలో ఉన్నత స్థానం అందుకున్నారు. మొత్తం పనితీరు, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సాధనలో ఏ-గ్రేడ్ సాధించారు. తద్వారా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ జిల్లా ఫస్ట్ ర్యాంక్, స్టేట్ 11వ ర్యాంక్ సాధించారు. మొత్తం ప్రాధాన్యత అంశాల్లో ఏ-గ్రేడ్ అందుకున్నారు. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సాధనలో ఏ-గ్రేడ్ సాధించారు. మూడు విభిన్న రంగాల్లో టాప్ స్కోర్ సాధించి రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంక్ సాధించారు. నియోజకవర్గ ప్రచార పనితీరులో రాష్ట్రంలో అత్యుత్తమ స్థానంలో ఉన్నారు.ప్రజల సానుకూల స్పందనలో 72.4 శాతంతో గ్రేడ్-బీ సాధించారు. యూరియా లభ్యతలో 100శాతం స్కోరు సాధించారు. దీపం-2 పథకం అమలులో స్టేట్ 9వ ర్యాంక్ సాధించారు. సాంఘిక సంక్షేమంలో స్టేట్ 12వ ర్యాంక్ అందుకున్నారు. బీసీ సంక్షేమంలోనూ నియోజకవర్గం ముందంజలో ఉంది.

## ఫార్మా రంగంలో ఉద్యోగ అవకాశాలు పుష్కలం

- కెయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష
- ఉత్సహంగా ఫార్మసీ ఫ్రెషర్స్ డే వేడుకలు




**కృష్ణా విశ్వవిద్యాలయం: మచిలీపట్నం ఫిబ్రవరి 13 లక్ష్యం న్యూస్**

దేశ ఫార్మా రంగంలో ఉద్యోగ అవకాశాలు పుష్కలం గా ఉన్నాయని, ఫార్మసీ విద్యార్థులు విజయవంతంగా కోర్స్ పూర్తిచేసుకోవాలని కృష్ణా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. ఉష పేర్కొన్నారు. శుక్రవారం కృష్ణా విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాల లలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకల లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజల ఆరోగ్యంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని, ప్రజల యోగక్షేమాలు దృష్ట్యా ఫార్మా విద్యార్థుల బాధ్యతాయుతంగా వ్యవహరించవలసి వుంటుందన్నారు. ఇంజింజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి మాట్లాడుతూ ఫార్మాసిస్ట్ లేని సమాజం ను ఊహించుకోవడం కూడా కష్టమేనన్నారు. ఫార్మసీ విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు విశ్వవిద్యాలయ అధికారులు కృషిచేస్తున్నారన్నారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు అధ్యక్షోపన్యాసం చేస్తూ వైద్యుడు కంటే ఫార్మాసిస్ట్ బాధ్యత ఎక్కువ గా ఉంటుందని చెప్పారు. వైద్యుడు నిర్లక్ష్యం గా ఉంటే ఒక ప్రాణం మాత్రమే పోతుందని, ఫార్మాసిస్ట్ బాధ్యతారాహిత్యం గా ఉంటే వందల ప్రాణాలు గాల్లో కలిసిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 'ప్రజాదర్బార్'.. వినతులు స్వీకరించిన కనపర్తి శ్రీనివాసరావు







**అవనిగడ్డ: ఫిబ్రవరి 13 లక్ష్యం న్యూస్**

నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం 'ప్రజాదర్బార్' కార్యక్రమం నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మరియు అవనిగడ్డ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు విచ్చేసి ప్రజల నుండి వినతులను స్వీకరించారు.నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి ప్రజలు, బాధితులు తమ సమస్యలను ఆయనకు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకుని, వాటిని ప్రభుత్వం మరియు అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించడమే ఈ ప్రజాదర్బార్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

# టెన్త్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

## విద్యార్థులకు పరీక్షలకు అట్టలు, సామాగ్రి పంపిణీ





**మోపిదేవి: ఫిబ్రవరి 13 లక్ష్యం న్యూస్**

టెన్త్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ కోరారు. గురువారం సాయంత్రం మోపిదేవిలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో పరీక్ష సామాగ్రి పంపిణీ కార్యక్రమం జరిగింది. టీడీపీ అవనిగడ్డ మండల అధ్యక్షుడు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో ఐదు మండలాల్లోని ఏడు సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో ఉన్న వంద మంది టెన్త్ విద్యార్థులకు పరీక్ష అట్టలు, నోట్ బుక్స్, కిట్స్ సమకూర్చారు. ముఖ్య అతిథిగా వెంకట్రామ్ విచ్చేసి పంపిణీ ప్రారంభించారు. అనంతరం వసతి గృహంలోని వంద మంది విద్యార్థులకు ఉమ్మడి రాష్ట్ర మాజీ విద్యా శాఖ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి సందర్భంగా గ్రామీణ యువజన వికాస సమితి ఆధ్వర్యంలో వంద మంది విద్యార్థులకు పరీక్షల అట్టలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో సంక్షేమ హాస్టళ్ళ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ప్రభుత్వ సహకారం, దాతల ప్రోత్సాహం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముప్పిరిశెట్టి హరనాథ్, వీఆర్ఓ ఓగిరాల నాగమల్లేశ్వరరావు, ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ పర్వీన్ సుల్తానా, గ్రామీణ యువజన వికాస సమితి సభ్యులు నున్న సుబ్బారావు, మాజీ ఎంపీటీసీ చిలకా శ్రీను, గుర్విందపల్లి అనీల్, వసతి గృహాల సంక్షేమ అధికారులు యాసం శివ నాగలక్ష్మి, సయ్యద్ షకూర్, సురియా బేగం, వనజ కుమారి, నటరాజరాణి, కొండపల్లి వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

### నిత్యం ప్రజల మధ్య సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ

# ప్రజల హృదయాన్ని తాకుతున్న స్ఫూర్తి ఫౌండేషన్

## – అందరి అభిమానాలను పొందుతున్న స్ఫూర్తి ఫౌండేషన్




**మచిలీపట్నం ఫిబ్రవరి 13 లక్ష్యం న్యూస్**

స్ఫూర్తి ఫౌండేషన్ నిత్యము ప్రజల మధ్య ఉంటూ ప్రజల మధ్య సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ నిర్వహిస్తూ అందరి అభిమానాలను పొందుతుంది ఫౌండేషన్ నిర్వాహకులు పదిమందికి ఉపయోగపడాలని అందరికీ మంచి జరగాలని లక్ష్యముతో ముందుకు సాగుతున్నారు గత కొన్ని సంవత్సరాల నుండి ఎలాంటి ఒడిదుడుకులు వచ్చిన నిరంతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు ఆపదలో ఉన్నవారికి నేనున్నాను అంటూ భరోసా కల్పిస్తుంది ఎక్కడ ఎవరు ఇబ్బందుల్లో ఉన్న వారు ఎవరు ఎక్కడి వారు అని ఆలోచన లేకుండా ఇతరుల సహకారాన్ని అందుకుని తమ చేయగలిగిన సహకారం అందిస్తూ వారిలో భరోసా కల్పిస్తున్నారు నిత్యము ఐదు రూపాయలు కే భోజనాన్ని అందిస్తూ పేదల ఆకలి తీరుస్తూ పేదల ఆశీర్వాదాలు అందుకుంటున్నారు ఒక రూపాయి ఎవరికైనా సాయం చేయాలి అంటే వారు ఎవరు ఎక్కడి వారు వారి పరిస్థితి ఏమిటి? అని ఆలోచించి సాయం అందిస్తారు మరికొందరైతే వారు ఏమైతే మనకేమిటిలే అంటూ విని వదిలేస్తారు అలాకాకుండా స్ఫూర్తి ఫౌండేషన్ పలువురు ఐక్యంగా ముందుకు సాగుతూ ఆపదలో ఉన్నవారు ఎవరైనా వారికి మనం ఎలాంటి సాయం చేయగలము అని ఆలోచనతో అడుగులు ముందుకేస్తూ వారికి తన వంతు సాయం అందించి ఆదుకోవడం జరుగుతుంది ఇది గత కొన్ని సంవత్సరాల నుండి జరుగుతున్న కార్యక్రమమే అంతేకాకుండా చదువుకుంటూ పేదరికంతో ఇబ్బందులు పడుతున్న వారికి ఉన్నత చదువుల కొరకు లేక చదువుకోవడానికి అవసరమైన సాయాన్ని అందిస్తూ విద్యార్థులను ఉన్నత చదువులకు ప్రోత్సహిస్తున్నారు అంతేకాకుండా అనారోగ్యముతో బాధపడుతూ మెరుగైన వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉన్న పేదలకు స్ఫూర్తి ఫౌండేషన్ అండగా నిలుస్తూ వారికి వైద్యానికి అవసరమైన సాయాన్ని తనతో పాటు ఇతరుల సహకారం అందించుకొని చేస్తూ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా నిలుస్తున్నారు తీవ్ర అనారోగ్యానికి గురై కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్స చేయించుకునే ఆర్థిక పరిస్థితి లేని పేదలు ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం పొందుతూ వారికి అత్యవసర సమయంలో రక్తం అవసరమైనప్పుడు ఫౌండేషన్ సభ్యులు అధైర్య పడవద్దు మేమున్నాం అంటూ అవసరమైన రక్తాన్ని దాతల సహకారంతో అందిస్తూ వారిలో చిరునవ్వు నింపుతున్నారు వివిధ ప్రమాదాలలో తీవ్ర గాయాలు పాలై కాలు కోల్పోయి నడవలేని పరిస్థితిని ఎదుర్కొంటూ వారు మనోధర్యాన్ని కోల్పోయిన సమయంలో స్ఫూర్తిఫౌండేషన్ వారికి అండగా నిలిచి కృత్రిమ కాలు అందించి వారిలో ఆనందాన్ని నింపుతున్నారు ఇదిలా ఉండగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు తుఫాన్లు వరదలు వచ్చిన సమయంలో స్ఫూర్తి ఫౌండేషన్ పేదలకు అండగా నిలిచి తమ వంతు సాయం అందిస్తూ నిరుపేదలకు అండగా నిలవడమే కాకుండా మనకు అండగా స్ఫూర్తి ఫౌండేషన్ ఉంది అనే భరోసా కల్పిస్తున్నారు ఇలా చెప్పుకుంటూ పోతే గత కొన్ని సంవత్సరాల నుండి స్ఫూర్తి ఫౌండేషన్ ఎన్నో సేవా కార్యక్రమాలు పేదలకు ఉపయోగకరమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి అభిమానాలను పొందుతూ ముందుకు సాగుతున్నారు పౌండేషన్ సేవా కార్యక్రమాలు రాబోయే రోజులలో విస్తృతం కావాలని ఫౌండేషన్ మరింత అభివృద్ధి పథంలో నిలవాలని అందరం కోరుకుందాం స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలను ఫౌండేషన్ ప్రతినిధులు ఫణి కుమార్ సుధాకర్ రామభద్రేశ్వరరావు స్వర్ణలత మ ణిబాబు నరేష్ బుజ్జి రమాదేవి శ్రీనివాస్ భాను సంపత్ లతో పాటు తదితరులు పర్యవేక్షిస్తున్నారు

### పట్టణఆరోగ్య కేంద్రాలలో మలేరియా నివేదికలు పరిశీలించిన

# పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్



**తెనాలి ఫిబ్రవరి13 (లక్ష్యం న్యూస్)**

స్థానిక గంగానమ్మపేట, పద్మశాలిపేట పట్టణఆరోగ్య కేంద్రాలలో ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తల సంవత్సర నివేదికలను పరిశీలించి సలహాలు, సూచనలు చేయడం జరిగినదని సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ తెలియజేశారు. పిహెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి , డాక్టర్ దివి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ఇంటింటికి తిరుగుతూ కీటక జనిత వ్యాధులపై విస్తృత ప్రచారం చేయాలని,నీటి నిల్వలు లేకుండా చూడాలని, దోమలవలన వచ్చే వ్యాధులపై మలేరియా , పైలేరియా,చికెన్ గున్యా,డెంగ్యూ, మెదడువాపు వ్యాధులపై ప్రజలకు అవగాహన కలిగించాలని యుఎల్ బి ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మలేరియా సూపర్వైజర్ దీపాల శ్రీనివాసరావు, హెల్త్ విజిటర్స్, హెల్త్అసిస్టెంట్స్ , ఏఎన్ఎం , ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఓరల్, మాక్సిల్లోఫేషియల్ సర్జన్ల దినోత్సవా వేడుకలు

**పెదకాకాని, ఫిబ్రవరి 13. లక్ష్యం న్యూస్ :**

సిబార్ దంత వైద్య కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు ఫిబ్రవరి 13న అంతర్జాతీయ ఓరల్ మరియు మాక్సిల్లోఫేషియల్ సర్జన్ల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఒంగోలుకు చెందిన ప్రముఖ ఓరల్ మరియు మాక్సిల్లోఫేషియల్ సర్జన్ డాక్టర్ ఎన్. కిరణ్ కుమార్, ప్రస్తుత ఒంగోలు వైద్య కళాశాల దంతవైద్య విభాగాధిపతి మరియు ఒంగోలు వైద్య కళాశాల మరియు ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ సిబార్ దంత వైద్య కళాశాల డీన్ డాక్టర్ ఎల్. కృష్ణ ప్రసాద్ మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి. రమణ రెడ్డి, ఓరల్ మరియు మాక్సిల్లోఫేషియల్ సర్జరీ విభాగం ఇన్చార్జ్ డాక్టర్ పి. శ్రీనివాస్ చక్రవర్తి పాల్గొన్నారు. సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ డాక్టర్ ఎన్. కిరణ్ కుమార్, దవడలు మరియు ముఖం యొక్క వ్యాధులు, గాయాలు మరియు వైకల్యాలకు సంబంధించిన అధిక-నాణ్యత చికిత్సను అందించడంలో ఓరల్ మరియు మాక్సిల్లో ఫేషియల్ సర్జన్ల కీలక పాత్రను ఆయన హైలైట్ చేశారు. గత పది రోజులుగా అధ్యాపకులు మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల చురుకైన భాగస్వామ్యంతో జరిపిన అవగాహన మరియు విద్యా కార్యక్రమాలను కొనియాడారు. డాక్టర్ ఎల్. కృష్ణ ప్రసాద్ గారు తదితరులు, కళాశాలకు విశేష సేవలు అందించిన డాక్టర్ శాకమూరి అనిల్ కుమార్, ని శాలువా మరియు మెమెంటో లో సత్కరించారు. ఈ కార్యక్రమం విద్యా నైపుణ్యం, రోగి సంరక్షణ మరియు సమాజ సేవ పట్ల విభాగం యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించింది. వేడుకలలో భాగంగా ఫిబ్రవరి 13 మరియు 14 వ తేదీలలో ఉచితంగా




పళ్ళు తేయబడునని మరియు ఫిబ్రవరి నెలలో వచ్చి నమోదు చేసుకొనిన చీలిక పెదవి మరియు చీలిక అంగిలి కలిగిన చిన్నారులకి ఉచితంగా శస్త్ర చికిత్స చేయబడునని కళాశాల డీన్ డాక్టర్ ఎల్. కృష్ణ ప్రసాద్ తెలిపారు.

## సర్వాంగ సుందరంగా ముస్తాబైన గోవాడ శైవ క్షేత్రం







తెనాలి ఫిబ్రవరి 13 ( లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో ) మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని, గోవాడ శ్రీ బాల కోటేశ్వర స్వామి వారి ఆలయాన్ని ఎగ్జిక్యూటివ్ అధికారి ఎం.వి. శ్రీనివాస్ వర్మ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయ ముఖద్వారం,ఆలయ ప్రాంగణం,అలాగే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ప్రత్యేకంగా బార్కెడ్లు ఏర్పాటు చేయించారు. రంగురంగుల తోరణాలు, విద్యుత్ దీపాల అలంకరణలతో ఆలయం ముస్తాబయింది. ఆలయంలో లడ్డు ,ప్రసాదాలు భక్తులకు అందించేందుకు సిద్ధమయ్యాయి. మొక్కులు తీర్చుకునే వారికి ప్రత్యేక ఏర్పాట్లతో పాటు ,తిరునాళ్లకు వచ్చి స్వామివారిని దర్శించుకునే వారికి, క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది తిరునాళ్లకు భక్తులు అధిక సంఖ్యలో వస్తారనే అంచనాలు ఉన్నాయి. బాపట్ల ఎస్పీ ఉమామహేశ్వర్, రేపల్లె డిఎస్పి శ్రీనివాసరావు, తమ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

### ప్రభుత్వం భూములలో నివాసం ఉంటున్న

# పేదలకు పట్టాలు ఇవ్వాలి




**పెదకాకానికి, ఫిబ్రవరి 13. లక్ష్యం న్యూస్ :**

పెదకాకాని శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం భూముల్లో ఇండ్లు నిర్మించుకొని నివాసముంటున్న ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని ఇండ్ల స్థలం లేని పేదలకు ఇండ్ల స్థలం ఇవ్వాలని సుందరయ్య కాలనీలో నిరసన ప్రదర్శన చేశారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ ప్రభుత్వం భూముల్లో ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న సుందరయ్య కాలనీ స్వర్ణ పూరి కాలనీ ఎన్టీఆర్ కాలనీ శ్రీ లక్ష్మీ దుర్గ శివ కాలనీ వడ్డెర కాలనీ జాన్ హార్స్ ఫర్ కాలనీ లలో నివాసం ఉంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని ఇండ్ల స్థలం లేని పేదలకు ఇండ్ల స్థలం ఇవ్వాలని అన్నారు గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వ భూముల లో నిరుపేదలు ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న పట్టాలు ఇవ్వలేదని కాళ్లు చెప్పులు అరిగేలాగా ప్రభుత్వం కార్యాలయాల చుట్టూ తిరిగినా పట్టాలు ఇవ్వడం లేదని పట్టాలు ఇచ్చేవరకు దశల వారి ఆందోళన చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి బి బాబురావు సభ్యులు బురదగుంట సాంబయ్య కుక్కల చిన్న రాఘవయ్య ఏ పద్మారావు ఆర్ వెంకటరమణ ఎం వెంకాయమ్మ సుందరయ్య కాలనీ వాసులు పాల్గొన్నారు

# వారాహి అమ్మవారి దేవస్థానంలో

## ఉచిత కోటి కుంకుమార్చన మహోత్సవం








**కొల్లిపర ఫిబ్రవరి 13 (లక్ష్యం న్యూస్)**

మండలంలోని కుంచవరం గ్రామంలో వేంచేసి ఉన్న వారాహి దేవి అమ్మవారి దేవస్థానంలో పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి పూజ్య శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి(బాల స్వామి) ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ రోజు ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణతో కోటి కుంకుమార్చన నిర్వహించారు. లోక కళ్యాణార్థం, విశ్వశాంతి, ఆయురారోగ్యం, స్త్రీల సౌభాగ్యం, వ్యాపార వ్యవసాయ, విద్యా ఉద్యోగ, వివాహ, సంతాన ప్రాప్తి కొరకు ఉచిత కోటి కుంకుమార్చనలో భక్తులు పాల్గొని స్వయంగా స్వహస్తాలతో పూజలు నిర్వహించారు. కోటి కుంకుమార్చనపూజా కార్యక్రమంలో విజయవాడకు చెందిన ప్రముఖ సిద్ధాంత భారతి, సనాతన ధర్మ ప్రభాకర చింతాడ సూర్య ప్రకాశరావు వారాహి అమ్మవారి విశిష్టతను భక్తులకు తెలియపరిచారు. ఆలయ వ్యవస్థాపకులు తన్నీరు శ్రీనివాసరావు, నాగమల్లేశ్వరి దంపతులు ,ఎస్వీ యోగా కన్వీనర్ ముద్దాభక్తుని రమణయ్య, గోపు ప్రభారాణి, శ్రీమతి పసుపులేటి సావిత్రి, చుండూరు ఉమామహేశ్వర రావు, హైదరాబాద్, గుంటూరు, విజయవాడ మరియు పరిసర ప్రాంతాలనుండి 600 మంది మహిళా భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించి, కోటి కుంకుమార్చన లో పాల్గొని, అన్నప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులైనారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
శనివారం 14-2-2026

# గడ్డపోతారం మున్సిపల్ ఎన్నిక లో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం

– 18 వార్డులలో 14 వార్డులు బీఆర్ఎస్   3 వార్డులు కాంగ్రెస్ ఒకటి వార్డు స్వతంత్ర అభ్యర్థి



**గడ్డపోతారం ఫిబ్రవరి 13 ( లక్ష్యం ప్రతినిధి )**

గడ్డపోతారం నూతన మున్సిపల్ సాధారణ ఎన్నికల్లో 18 వార్డులు ఉండగా  బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు 14 వార్డులో ఘన విజయం సాధించగా మూడు వార్డులలో కాంగ్రెస్ విజయం సాధించింది మరొకరు స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు గత పది రోజులుగా ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్  బీఆర్ఎస్  బిజెపి జనసేన బీఎస్పి జనసేన స్వతంత్ర పార్టీల కౌన్సిలర్ అభ్యర్థులు పోటీ చేయగా శుక్రవారం ఫలితాలు వెలువడగా వార్డు వారీగా విజేతలు:

1వ వార్డు: బాలుగారి మాధవి శ్రీనివాస్ (కాంగ్రెస్)
2వ వార్డు: భాగ్యలక్ష్మి కొండకళ్ల (బీఆర్ఎస్)
3వ వార్డు: మద్దూరి పెంటేష్ (బీఆర్ఎస్)
4వ వార్డు: మద్దూరి కార్తీక్ (బీఆర్ఎస్)
5వ వార్డు: గద్దె సుష్మ గణేష్ (బీఆర్ఎస్)
6వ వార్డు: స్వప్న కుమార్ యాదవ్ (బీఆర్ఎస్)
7వ వార్డు: వాహబ్ కాజిపల్లి (కాంగ్రెస్)
8వ వార్డు: అరికెల సంధ్య సురేష్ (బీఆర్ఎస్)
9వ వార్డు: ఆకుల మమత నవీన్ (బీఆర్ఎస్)
10వ వార్డు: లక్ష్మగౌని మహేందర్ గౌడ్ (బీఆర్ఎస్)
11వ వార్డు: జలగారి మల్లేశం (బీఆర్ఎస్)
12వ వార్డు: ఠాకూర్ స్వాతి గణేష్ సింగ్ (బీఆర్ఎస్)
13వ వార్డు: కూతడి నవీన్ (బీఆర్ఎస్)
14వ వార్డు: నిరుడి ప్రభావతి శ్రీనివాస్ (బీఆర్ఎస్)
15వ వార్డు: ఇంద్రసేన (కాంగ్రెస్)
16వ వార్డు: ఎర్రోళ్ల అశోక్ (బీఆర్ఎస్)
17వ వార్డు: కుమ్మరి కృష్ణ (బీఆర్ఎస్)
18వ వార్డు: పోతారం సతీష్ (ఇండిపెండెంట్  ఉంగరం గుర్తు)

మొత్తంగా బీఆర్ఎస్ పార్టీ గడ్డపోతారం మున్సిపాలిటీలో ఆధిపత్యం చాటుకుంది. కాంగ్రెస్ మూడు వార్డుల్లో గెలుపొందగా, ఒక వార్డులో స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించడం ప్రత్యేకతగా నిలిచింది.

మున్సిపల్ పాలనలో బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజారిటీ లభించడంతో చైర్మన్ పదవి కూడా ఆ పార్టీ ఖాతాలోనే పడే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# శివరాత్రి మహోత్సవాలకు సర్వం సిద్ధం



**గుంటూరు ఫిబ్రవరి 13(లక్ష్యం న్యూస్)**

గుంటూరు, బాపట్ల ,నరసరావుపేట జిల్లాలోని శైవ క్షేత్రాల్లో ఈ నెల 15న శివరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా సాగనున్నాయి. అమరావతి అమరలింగేశ్వర స్వామి  క్షేత్రం, పెదకాకాని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి క్షేత్రం ,గోవాడ క్షేత్రం, నారా కోడూరు శ్రీ బాల కోటేశ్వర స్వామి క్షేత్రాలలో శివరాత్రి మహోత్సవాలకు సర్వం ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయాలకు చెందిన పాలకవర్గ కమిటీలు, ఈవోలు, ఇప్పటికే భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. అలాగే ఆయా క్షేత్రాల వద్ద భక్తుల రద్దీకి అనుగుణంగా స్వామి దర్శనానికి ప్రత్యేక ఏర్పాటు చేశారు .వివిధ గ్రామాల నుంచి భారీ ఎత్తున ప్రభలు తరలివచ్చే విధంగా, అందుకు అవసరమైన పార్కింగ్ ఏర్పాటు చేశారు. అలాగే భక్తులకు అవసరమైన తీర్థప్రసాదాలు, మంచినీరు, విద్యుత్తు వంటి మౌలిక సౌకర్యాలను కల్పించారు. రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చే భక్తులకు అవసరమైన పార్కింగ్ ఏర్పాట్లు ,దర్శన ఏర్పాట్లు సులభంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా నారా కోడూరు లోని శ్రీ బాల కోటేశ్వర స్వామి దైవ క్షేత్రంలో ఆలయ ఈవో ఆధ్వర్యంలో ,అలాగే ఆలయ ధర్మకర్తలు ఇందుమతి, శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో భక్తులకు శివరాత్రి మహోత్సవాలను వైభవంగా చేసుకునేందుకు సకల ఏర్పాట్లు సిద్ధం చేశారు. రవాణా శాఖ అధికారి సామ్రాజ్యం కూడా, నారాకోడూరు బాలకోటేశ్వర స్వామి ఉత్సవాలకు ప్రత్యేక బస్సులను ఇటు గుంటూరు నుండి, అటు తెనాలి నుండి ఏర్పాటు చేయించారు. అలాగే గుంటూరు నుండి కోటప్పకొండకు, అమరావతికి, గోవాడకుప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. అలాగే స్థానిక ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ,అలాగే జిల్లా పాలన యంత్రాంగం తరపున ఆర్డీవోలు, ఎమ్మార్వోలు, డిఎస్పీలు భక్తుల రద్దీ కనుగుణంగా అవసరమైన  భద్రతా చర్యలను తీసుకున్నారు. భక్తుల రద్దీతో ఎటువంటి తోపులాటలు జరగకుండా ప్రత్యేక పహారా ఏర్పాటు చేశారు. కనీస సౌకర్యాలను అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, పాలకమండలి చైర్మన్లు, ఈవోలు మాట్లాడారు. ఈనెల 15న శివరాత్రి మహోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.

# గవర్నర్ ప్రసంగం ప్రభుత్వ బాధ్యతకు ప్రతిరూపం

గుంటూరు ఫిబ్రవరి 13 (లక్ష్యం న్యూస్)

గవర్నర్ ప్రసంగం కేవలం ఒక సాంప్రదాయం మాత్రమే కాకుండా ప్రభుత్వ బాధ్యతకు ప్రతిరూపమని, కోట్లాది ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడారు గవర్నర్ ప్రసంగంలో గత అనుభవాలు, నేటి విజయాలు, భవిష్యత్తు ప్రణాళికలను సమగ్రంగా ప్రతిబింబించారని, గత పాలకుల విధానాల వల్ల ఏర్పడిన దుష్పరిణామాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని, ఒక యుద్ధం ఒక రాజ్యాన్ని ఎంతకాలం ప్రభావితం చేస్తుందో, అలానే గత విధ్వంసం కూడా రాష్ట్రాన్ని ప్రభావితం చేసిందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. అయితే నేడు ఆ విధ్వంసాన్ని అధిగమిస్తూ కుప్పకూలిపోయిన వ్యవస్థలను పునర్నిర్మాణం చేస్తూ రాష్ట్రం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.గత రెండు సంవత్సరాల్లో సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమన్వయంగా అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం శాఖల వారీగా సంస్కరణలు చేపడుతోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి వివరించారు. ఆర్థిక, విద్య, ఐటి, వైద్య, వ్యవసాయం, విద్యుత్, నీటిపారుదల, పంచాయితీరాజ్, హోం శాఖలలో అమలు చేస్తున్న కార్యక్రమాలు అద్భుత ఫలితాలను ఇస్తున్నాయని చెప్పారు. ఈ పాలన శైలి మహా సామ్రాట్ శ్రీకృష్ణదేవరాయల పాలనను స్మరింపజేస్తోందని,రాష్ట్ర భవిష్యత్తును రూపకల్పన చేసే దిశగా డేటా సెంటర్, ఏఐ సిటీ, డ్రోన్ సిటీ, స్టార్టప్ వ్యాలీ వంటి ప్రణాళికలు అమలు అవుతున్నాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఇవి అమరావతి క్యాపిటల్ రీజియన్‌ను ప్రపంచ స్థాయిలో నిలబెట్టేలా చేస్తాయని, రాష్ట్రాన్ని దూరదృష్టితో ముందుకు తీసుకువెళ్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ ఆలోచనలకు రెట్టింపు శక్తిని అందిస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారిని అభినందించారు. రాష్ట్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్న గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారికి రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన విశాఖ ఉత్సవ్, యోగాంధ్రా 2025, సారస్ మేళా వంటి కార్యక్రమాలు రాష్ట్ర



ప్రతిష్ఠను పెంచాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను, యువతలో రాజకీయాల పట్ల మరియు పరిపాలన పట్ల గౌరవాన్ని పెంపొందిస్తున్నాయని, ఇలాంటి నిర్మాణాత్మక ప్రభుత్వంలో భాగస్వామ్యం కావడం తనకు గర్వకారణమని పేర్కొంటూ, గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలపడానికి అవకాశం కల్పించిన సభాపతికి కృతజ్ఞతలు తెలిపారు.

# శని, ఆదివారాల్లో పన్నుల చెల్లింపుకు ప్రత్యేక కౌంటర్లు

గుంటూరు ఫిబ్రవరి 13 (లక్ష్యం న్యూస్)

సెలవు రోజుల్లోను  జిఎంసి క్యాష్ కౌంటర్లు పనిచేస్తాయనికమిషనర్ మయూర్ అశోక్తెలిపారు. 202526 ఆర్థిక సంవత్సరము ఆస్తి పన్ను, బకాయిలను చెల్లించుటకు వీలుగా శని, ఆదివారాల్లో శెలవు రోజులైనా కూడా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంల్లో పన్నుచెల్లింపు కేంద్రాలు యధావిధిగా పనిచేస్తాయని బకాయిదార్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమీషనర్ కె.మయూర్ అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.  ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగర ప్రజలు ఆస్తి, ఖాళీ స్థల పన్నులు మరియు నీటి పన్నులు పూర్తిగా చెల్లించి నగరాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. శనివారం, ఆదివారం సెలవు రోజులైనప్పటికీ జిఎంసి ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంలోని క్యాష్ కౌంటర్ల యందు నగర పాలక సంస్థకు చెల్లించవలసిన పన్ను చెల్లించవచ్చున్నారు. వార్డ్ సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, అధికారులు కూడా ఉదయం నుండే పన్ను వసూళ్ల విధుల్లో ఉండాలని ఆదేశించామన్నారు. డిప్యూటీ కమిషనర్లు పన్ను వసూళ్లను అధిక ప్రాధాన్యతగా పర్యవేక్షణ చేయాలని, వార్డ్ సచివాలయాల వారీగా లిస్టు మేరకు రోజువారీ లక్ష్యానికి తగిన విధంగా ప్రత్యేక కార్యాచరణ ప్రకారం పన్ను వసూళ్లు జరగాలన్నారు. మొండి, పెద్ద బకాయిదార్ల వద్ద నుండి పన్ను వసూళ్లకు రెవెన్యూ




అధికారులు, డిప్యూటీ కమిషనర్లు కూడా వెళ్లాలని ఆదేశించారు.

# నక్ష సర్వే పై శిక్షణ నైపుణ్యాన్ని ఏర్పరచుకోండి

**గుంటూరు ఫిబ్రవరి 13 (లక్ష్యం న్యూస్)**

నగరంలో నక్షా సర్వేపై ఏర్పాటు చేసిన శిక్షణను సద్వినియోగం చేసుకొని, వేగావంతానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. శుక్రవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో అడ్మిన్, రెవెన్యూ, ప్లానింగ్ కార్యదర్శులకు నక్షా (న్యూ అసెస్మెంట్ అండ్ నాలెడ్జ్ బేస్డ్ సర్వే ఫర్ హోలిస్టిక్ అడ్వాన్స్మెంట్) పై నోడల్ అధికారి, డిప్యూటీ సిటి ప్లానర్ సూరజ్ ఆధ్వర్యంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో కమిషనర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నక్షా సర్వేలో నైపుణ్యం సాధించాలని, అందుకు అవసరమైన శిక్షణ



అందిస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాదాన్యత ఇస్తున్న సర్వేని పక్కాగా ఎస్ఓపి మేరకు ఖచ్చితమైన వివరాలతో చేయాలన్నారు. నక్షా సర్వే భవిష్యత్ లో నగరపాలక సంస్థ ఆస్తుల క్రమబద్ధీకరణ, మౌలిక వసతుల కల్పనకు దోహదపడుతుందన్నారు. మొబైల్ అప్లికేషన్ ద్వారా ఆస్తుల కొలతలు తీయడం, ఫోటోలను అప్‌లోడ్ చేయడం మరియు యజమానుల వివరాలను నమోదు చేయడంలో అత్యున్నత ప్రమాణాలు పాటించాలని సూచించారు. సర్వే సమయంలో అడ్మిన్, రెవెన్యూ, ప్లానింగ్ కార్యదర్శులు జాయింట్ గా వెళ్లి, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, వారికి ఈ ప్రక్రియ వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ సంబంధిత యజమాని సమక్షంలోనే చేయాలన్నారు. సర్వేకి అవసరమైన ట్యాబ్ లను ఇప్పటికే ఇచ్చామని, రోవర్లు కూడా ఇస్తామని, వాటిని జాగ్రత్తగా నిర్వహణ చేయాలన్నారు.

# డివిజన్ల వారీగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

**గుంటూరు ఫిబ్రవరి 13 (లక్ష్యం న్యూస్)**

నగరంలో వార్డ్ ల వారీగా స్థానిక సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం శాంతి నగర్, ఏటి అగ్రహారం, చుట్టగుంట సెంటర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వార్డ్ సచివాలయం పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రతి కార్యదర్శి సమగ్ర అవగాహన కల్గి ఉండాలన్నారు. శాంతి నగర్ లో దీర్ఘకాలంగా ప్రజలు డ్రైనేజి సమస్యపై ఫిర్యాదులు చేస్తున్నారని, సదరు సమస్య పరిష్కారానికి ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు సంయుక్తంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఆయా ప్రాంతాల్లో వర్షం వచ్చినప్పుడు నీరు ఎక్కువ సమయం నిలుస్తుందన్నఫిర్యాదుపై డ్రైన్లలో పూడికతీత ఎప్పటికప్పుడు తొలగించాలని ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఏటి అగ్రహారం మెయిన్ రోడ్ లో ప్రజారోగ్య కార్మికులతో మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి తడి పొడిగా చెత్త సేకరణ ఇచ్చేలా అవగాహన కల్గించాలన్నారు. జివిబిలు పడకుండా ప్రతి ఇంటి నుండి నూరు శాతం చెత్త సేకరణ చేయాలన్నారు. మెయిన్ రోడ్లపై స్వీపింగ్ చేసేప్పుడు జాగ్రతగా ఉండాలని, ట్రాఫిక్ తక్కువగా ఉండే ఉదయం 7 గంటలలోపు పూర్తి చేయాలన్నారు. పర్యటనలో డిఈఈ వెంకటరమణ, ఎస్ఎస్ రాజేష్,



ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ

గుంటూరుఫిబ్రవరి 13 (లక్ష్యం న్యూస్)

నగరపాలక సంస్థ ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం మరియు స్విమ్మింగ్ పూల్ సొసైటీ పాలకవర్గానికి మార్చి 1వ తేదీన జరగనున్న ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్ ని శుక్రవారం ప్రకటించామని, నోటిఫికేషన్ కాపీలను యన్.టి.ఆర్ స్టేడియంలో, స్విమ్మింగ్ పూల్, జియంసి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేశామని నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్, ఎన్టీఆర్ స్టేడియం ఎక్స్ అఫీషియో జాయింట్ సెక్రటరీ, మరియు ఎన్టీఆర్ స్టేడియం పాలక వర్గ ఎన్నికల నిర్వహణ అధికారి సిహెచ్.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్, ఎన్నికల అధికారి మాట్లాడుతూ, గుంటూరు నగరపాలక సంస్థ ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం మరియు స్విమ్మింగ్ పూల్ సొసైటీ ఎన్నికలలో 8 మంది సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుందని వారిలో 1 వైస్ ప్రెసిడెంట్, 1 సెక్రటరీ, 1 జాయింట్ సెక్రటరీ, 1 ట్రెజరర్ మరియు నలుగురు (2 పురుషులు+2 స్త్రీలు) ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎన్నికకు ఎలక్షన్




నిర్వహించుట జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణకు ఈ నెల 12న అర్హులైన ఓటర్ల జాబితాని స్టేడియంలో ఏర్పాటు చేస్తామని, శుక్రవారం  ఎలక్షన్ నోటిఫికేషన్ జారీ చేశామన్నారు. ఈ నెల 14 నుండి 16వ తేదీ వరకు ఎన్టీఆర్ స్టేడియంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నామినేషన్ల స్వీకరణ జరుగుతుందన్నారు. ఈ నెల 17న ఉదయం 9 గంటలకు ఎన్నికలలో నిలబడిన అభ్యర్థుల జాబితా ఎన్టీఆర్ స్టేడియంలో ప్రదర్శించబడుతుందన్నారు. 19వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నామినేషన్ల స్క్రూటినీ జరుగుతుందని, అనంతరం వ్యాలిడ్ అయిన నామినేషన్లను ఎన్టీఆర్ స్టేడియంలో పబ్లిష్ చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 20న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు ఉపసంహరణ ప్రక్రియ పూర్తయిన అనంతరం,  తుది అభ్యర్థుల లిస్టు పబ్లిష్ చేస్తామన్నారు. అనంతరం మార్చి1న ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణంలో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు నిర్వహించి, 2 గంటల తర్వాత లెక్కింపు, ఫలితాలను వెల్లడించుట జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం మరియు స్విమ్మింగ్ పూల్ సొసైటీలో 2,160 మంది సభ్యులు ఉన్నారని, పాలకవర్గ ఎన్నికలలో పోటీ చేయాలనుకున్నఅభ్యర్థులు ఎన్టీఆర్ స్టేడియంలో శాశ్వత సభ్యత్వం కలిగి ఉండాలన్నారు. ఎన్నికలను పారదర్శకంగా బ్యాలెట్ పేపర్ ఉపయోగించి సీక్రెట్ ఓటింగ్ ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు.

# సీసీ రోడ్ల పనులు ప్రారంభం

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

మాచర్ల పట్టణం 9వ వార్డులో,  వినాయకుని గుట్టలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను కూటమి నాయకులు ప్రారంభించారు. ఈ పనులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కృషితో చేపట్టినట్లు నాయకులు తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణంతో ప్రాంతీయ ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని నాయకులు పేర్కొన్నారు. వార్డు అభివృద్ధికి మరిన్ని పనులు చేపడతామని తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణంతో ప్రాంతీయ ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని నాయకులు పేర్కొన్నారు. వార్డు అభివృద్ధికి మరిన్ని పనులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో  నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్, పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, కజ్జల సైదయ్య, యాగంటి మల్లికార్జునరావు, మద్దిగపు చిన్న వెంకటరామిరెడ్డి, జనసేన నాయకులు కొమర లాలాకృష్ణ, టిడిపి కౌన్సిలర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



రోడ్డు పనులు ప్రారంభించిన నాయకులు

# లైంగిక వేధింపులు అరికట్టాలి - కలెక్టర్

**బాపట్ల బ్యూరో ఫిబ్రవరి 13 లక్ష్యం న్యూస్:**
సంఘటిత లేదా అసంఘటిత రంగాలలో పనిచేసే మహిళల పట్ల పట్ల లైంగిక వేద వేధింపులను అరికట్టి తీరాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పేర్కొన్నారు.పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులను అరికట్టాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టంపై అవగాహన కల్పిస్తూ సార్డ్స్ సంస్థ రూపొందించిన గోడపత్రాలను కలెక్టర్ శుక్రవారం విడుదల చేశారు. సంఘటిత, అసంఘటిత రంగాలలో పని చేసే మహిళలకు భద్రత కల్పించడం చాలా ముఖ్యమని కలెక్టర్ చెప్పారు. పదిమంది లేదా అంతకుమించి ఉద్యోగులు లేదా కార్మికులు పనిచేస్తుంటే ఆ ప్రాంతంలో అంతర్గత కమిటీలను నియమించాలన్నారు. మహిళలపై లైంగిక వేధింపులు నివారణ, నిషేధం, పరిష్కార మార్గంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. 2013లో రూపొందించిన ఈ చట్టాన్ని పక్కాగా అమలయ్యేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. జిల్లాలోని రొయ్యల ఫ్యాక్టరీలు, ఇతర పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు, ఇతర సంస్థలలో చట్టం




పక్కాగా అమలు చేయాలన్నారు. ఎక్కడైనా మహిళలపై లైంగిక వేధింపులు వంటి ఏదైనా సంఘటనలు జరిగితే రాతపూర్వక ఫిర్యాదులు స్వీకరించాలన్నారు. 90 రోజుల్లో విచారణ పూర్తి చేసి న్యాయం చేయాలన్నారు. నేర తీవ్రత అనుసరించి అధికారులు తనిఖీ, విచారణ చేయాలన్నారు. చట్టంపై విస్తృతంగా అవగాహన కల్పిస్తూ... ప్రచారం చేయాలన్నారు. చట్టం ఉల్లంఘన జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ వెంకట శివప్రసాద్, మత్స్యశాఖ డిడి గాలి దేముడు, ఐసిపిఎస్ డిసిపిఓ పురుషోత్తం, సార్డ్స్ సంస్థ జిల్లా మేనేజర్ సుజిని, తదితరులు పాల్గొన్నారు.




# పాకల బీచ్ సర్వం సిద్ధం - కలెక్టర్

ప్రకాశం బ్యూరో ఫిబ్రవరి 13 లక్ష్యం న్యూస్:
నేడు... రేపు పాకల బీచ్ లో నిర్వహించు బీచ్ ఫెస్టివల్ ఉత్సవాలకు సర్వంసిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో మీడియా వారికతో ఫెస్టివల్ కు సంబంధించి వివరాలు వెల్లడించారు. బీచ్ ఫెస్టివల్ లో భాగంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎటువంటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలలో భాగంగా ప్రత్యేక పోలీస్ పికెట్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ బీచ్ ఫెస్టివల్ను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లుగా పేర్కొన్నారు. సందర్శకుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు మౌలిక సదుపాయాలను కల్పించినట్లు వెల్లడించారు.



# మెగా వైద్య శిబిరంకు విశేష స్పందన

## - 300 మందికి ఉచిత పరీక్షలు, మందుల పంపిణీ

మాచర్ల లక్ష్యం ప్రతినిధి :
పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలు అందించడంలో లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కీలక పాత్ర పోషిస్తోందని లయన్ డాక్టర్ వై.రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్స్, శ్రీ కృష్ణ జనరల్ హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రీజియన్ చైర్మన్ లయన్ చిన సాంబయ్య మాట్లాడుతూ లయన్స్ సేవా కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందినవని తెలిపారు. క్లబ్ అధ్యక్షుడు గుర్రం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రజల వైద్య అవసరాలను దృష్టిలో పెట్టుకుని శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. జోన్ చైర్మన్ టంగుటూరి సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్య, వైద్యం, రక్తదానం, ప్రకృతి విపత్తుల సమయంలో లయన్స్ సభ్యులు విశేష సేవలు అందిస్తున్నారని



వైద్య పరాఏకలు నిర్వహిస్తున్న దృశ్యం

చెప్పారు. యువత సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. శిబిరంలో గుండె సంబంధిత పరీక్షలు, షుగర్, ఎముకల సాంద్రత, బీపీ, 2డీ ఎకో, ఈసీజీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మొత్తం 300 మందికిపైగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. చక్రధర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు వాలంటీర్లుగా సేవలందించారు. క్యాంప్ చైర్మన్గా లయన్ పంతంగి అనిల్ కుమార్ వ్యవహరించారు. కార్యక్రమంలో లయన్స్ సభ్యులు చీదెళ్ళ వెంకటనారాయణ, బచ్చు సుబ్బారావు, కె. నాగేశ్వరావు, సాంబశివరావు, శ్రీనివాస్ రెడ్డి, హనీఫ్, డా.రాజశేఖర్ రెడ్డి, వెంకట పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బాలత్రిపురసుందరీదేవీ అలంకారములో అమ్మవారు



**పెదకాకాని, ఫిబ్రవరి 13. లక్ష్యం న్యూస్:**
పెదకాకానిలోని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానము నందు శ్రీ మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవముల 2వ రోజు శుక్రవారము శ్రీభ్రమరాంబ అమ్మవారు శ్రీ బాలత్రిపురసుందరిదేవిగా భక్తులు దర్శించుకున్నారు.ఉదయం గం. 5.00 లకు సుప్రభాతసేవ, మహా హారతులతో మొదలై శ్రీ స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, అమ్మవారికి కుంకుమ పూజలు సాయంత్రం గం.5.00 నుండి నిత్యోపాశన, గ్రామబలిహారణ, పంచహారతులు సాయంత్రం 6.00 లకు శ్రీ స్వామి వారిని ప్రత్యేకముగా పూలతో అలంకరించిన నరనంది వాహనముపై గ్రామోత్సవమును మేళతాళములతో పెదకాకాని పుర వీధులలో అత్యంత వైభవోపేతముగా జరిగింది. భక్తులు, పెదకాకాని గ్రామ ప్రజలు గ్రామెత్సవము నందు శ్రీ స్వామి, అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు.శుక్రవారము సాంస్కతిక కార్యక్రమములలో భాగముగా ఓ.రమేష్‌బాబు తెనాలి వారిచే భక్తిరంజని, నటరాజ నృత్య నిలయం విజయవాడ వారిచే కూచిపూడి నృత్యము, ఉల్లంగుల బ్రహ్మం, వెనిగండ్ల వారిచే గయోపాఖ్యానం నాటకం నుండి యుద్ధం సీను, యేపసూరి వెంకట్రావు, నిడుబ్రోలు వారిచే బాలనాగమ్మ నాటకం నుండి ఫకీరు, సంగు సీను మెళీదలైన సాంస్కతిక కార్యక్రమము భక్తులను రంజింపచేసినవి.మహాశివరాత్రి పర్వదినమున తెల్లవారుజామున 3 గం. నుండి దర్శనమునకు అనుమతిదేవదాయశాఖ ఉన్నతాధికారుల ఆదేశములు ప్రకారము మహాశివరాత్రి పర్వదినము ఆధివారం తెల్లవారుజామున 2-30 గంటలకు అర్చక స్వాములచే శ్రీ మూలవిరాట్ స్వామి వారి ప్రత్యేక అభిషేకము జరిపి అనంతరం గం.3.00 నుండి భక్తులకు దర్శనమునకు అనుమతించుట జరుగునని మరియు భక్తులకు మూలవిరాట్ స్వామి వారి అభిషేకములు పూర్తిగా నిలుపుదల చేసినట్లు, శ్రీ స్వామివారి మూలవిరాట్ దర్శనము, అభిషేక మండపము నందు నిర్వహించు రూ.100/-లు అభిషేకములు, రాహు-కేతు పూజలు మినహా అన్నీ అర్జిత సేవలు నిలుపుదల చేసినట్లు ఆలయ ఉపకమీషనరు తెలిపారు. మహాశివరాత్రి పర్వదినమున శ్రీ స్వామి వారి దర్శనార్ధము విచ్చేయు వృద్దులు, వికలాంగులు, చంటిపిల్లల తల్లులకు దేవస్థానము వారు ఏర్పాటు చేసిన పార్కింగ్ స్తలము (యాగంటి అపార్ట్‌మెంట్) వద్ద నుండి ఆలయము వరకు ఉచితముగా వాహన సర్వీసును దేవస్థానము వారు ఏర్పాటు చేసినట్లు మరియు చంటి పిల్లలకు తల్లి పాలు ఇచుటకు ఆలయ ప్రాకార మండపములో ప్రత్యేక వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మహాశివరాత్రి పర్వదినము శ్రీభ్రమరాంబ అమ్మవారు శ్రీ స్వర్ణ కవచాలంకృత భ్రమరాంబ అలంకారములో భక్తులను అనుగ్రహిస్తారు. శివరాత్రి పర్వదినమున రాత్రి 11.00 లకు లింగోద్భవకాలమున స్వామి వారికి ఏకాదశ ద్రవ్యములతో రుద్రాభిషేకము జరుగనని మరియు 12.00 లకు గజవాహనముపై ఎదుర్కోలోత్సవము తెల్లవారుజామున గం.2.00 లకు శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వారి దివ్య కళ్యాణము అత్యంత వైభోపేతముగా జరుగునని ప్రముఖ కళ్యాణ వ్యాఖ్యాత శ్రీ పుల్లాభట్ల వెంకటేశ్వర్లు గారిచే కళ్యాణ వ్యాఖానము చేయబడునని తెలిపినారు.బ్రహ్మోత్సవముల 3వ రోజు శనివారము శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ వనదుర్గాదేవి అలంకారముగా దర్శనమిస్తారని, కావున భక్తులు అధిక సంఖ్యలో శ్రీ స్వామి, అమ్మవార్లను దర్శించుకొనవలసినదిగా ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, ధర్మకర్తలమండలి ఛైర్మన్ కోసూరు పూర్ణచంద్రరావు, సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేసినారు.

# గుంటూరు జిల్లా మహిళామోర్చా నూతన కమిటీ బాధ్యతల స్వీకారం...





గుంటూరు సిటీ-ఫిబ్రవరీ: 13(లక్ష్యం న్యూస్)
గుంటూరు జిల్లా భారతీయ జనతాపార్టీ ప్రధాన కార్యాలయం 'వాజ్ పాయ్ భవన్' వేదికగా మహిళా మోర్చా కార్యవర్గ విస్తరణలో భాగంగా నూతన కమిటీ ఏర్పాటు చేసారు.గుంటూరు జిల్లా మహిళామోర్చా అధ్యక్షురాలు శ్రీమతి డాక్టర్ శనక్కాయల రాధా మాధవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఈసందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మహిళా మోర్చా ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తారని ఆశిస్తూ.. బాధ్యతలు స్వీకరించిన నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేసారు..
ఈకార్యక్రమంలో మహిళామోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నడ్డి నాగ మల్లేశ్వరి రాష్ట్ర మహిళామోర్చా కార్యదర్శి హరి పావని గుంటూరు మిర్చి యార్డ్ డైరెక్టర్ శ్రావణ కుమారి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈదర శ్రీనివాసరెడ్డి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కుమార్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బజరంగ్ రామకృష్ణ వీరితో పాటు వివిధ మోర్చా అధ్యక్షులు మరియు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.
గుంటూరు జిల్లా మహిళా మోర్చా పదాధికారుల జాబితా:లి ఉపాధ్యక్షులు: వాణి వెంకట్, సాధు వాణి, లక్ష్మి దేవి, చాముండేశ్వరి, స్వాతి, విజయలక్ష్మి.ప్రధాన కార్యదర్శులు: కాసు శ్రీదేవి, కటారి పద్మజ.కార్యదర్శులు: రాధికా, రమ్య, రమాదేవి, లక్ష్మి ప్రసన్న, ఫర్హానా.కోశాధికారి: డాక్టర్ స్రవంతి. సోషల్ మీడియా కన్వీనర్: వెంకట లక్ష్మి.కార్య నిర్వాహక సభ్యులు: లీలా రాణి, ఉష, లీలా, దుర్గా, పద్మ

# రాంచరణ్ పిల్లల పేర్లు ఇవే



హైదరాబాద్, ఫిబ్రవరి 13, లక్ష్యం న్యూస్:
మెగా పవర్ స్టార్ రాంచరణ్, ఉపాసన కొణిదెల దంపతులు ఇటీవల పండంటి కవలలకు జన్మినిచ్చిన సంగతి తెలిసిందే. జనవరి 31న ఉపాసన మగ బిడ్డ, ఆడ బిడ్డలకు జన్మనివ్వడంతో మెగా ఫ్యామిలీలో ఆనందం వెల్లివెరిసింది. ఇక ఈ శుభవార్త విన్న తర్వాత అభిమానులు కూడా సంబరాలు చేసుకున్నారు. జూబ్లీహిల్స్‌లోని అపోలోహాస్పిటల్ వద్దకు వేలాది సంఖ్యలో వచ్చి రామ్ చరణ్- ఉపసాన దంపతులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవలే ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయిన ఉపాసన తన కవల పిల్లలను ఇంటికి తీసుకొచ్చింది. అలాగే ఇప్పుడు సంప్రదాయంగా నామకరణ మహోత్సవం కూడా నిర్వహించినట్లు తెలుస్తోంది. పండితుల సూచలు, సలహాలతో కేవలం కుటుంబ సభ్యులు, బంధువుల సమక్షంలో ఈ వేడుకను నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రామ్ చరణ్- ఉపాసనల కవల పిల్లల పేర్లను ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు.పిల్లల జాతకం, జన్మనక్షత్రాల ప్రకారం కూతురికి అన్వీరా దేవీ, కుమారుడికి శివరామ్ అని పేర్లు పెట్టినట్లు తెలుస్తుంది. అన్వీరా దేవి అంటే ధైర్యవంతురాలైన అమ్మవారు అని వస్తోంది. అలాగే చిరంజీవి అసలు పేరు లోని శివ, రామ్ చరణ్ పేరులోని రామ్ ను తీసుకుని కుమారుడికి శివ రామ్ అని నామకరణం చేశారు. ప్రస్తుతం మెగాభిమానులు ఈ పోస్టులను తెగ షేర్ చేస్తున్నారు.

# రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ లో పేరు నమోదు చూసుకోవాలి



మాట్లాడుతున్న ఏవో పాపకుమారి

మాచర్ల లక్ష్యం ప్రతినిధి :
మాచర్ల మండల పరిధిలో భూమి ఉన్న రైతులు అందరూ ఫార్మర్ రిజిస్ట్రీలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి పాపకుమారి సూచించారు. శుక్రవారం స్థానిక ఏవో కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ, పొలం ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకొని ఐడి పొందాలని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ పథకాలు పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడి తప్పనిసరి అవుతుందని తెలిపారు. అందువల్ల మండల పరిధిలోని రైతులు తమ సమీప రైతు సేవా కేంద్రాలను సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీలో తప్పనిసరిగా పేరు నమోదు చేసుకోవాలని పాపకుమారి కోరారు.

# రూపురేఖలు మారుతున్న స్మార్ట్ సిటీ

కరీంనగర్, ఫిబ్రవరి 13,లక్ష్యం న్యూస్:

తెలంగాణలో హైదరాబాద్ తర్వాత అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో కరీంనగర్ ఒకటి. స్మార్ట్ సిటీప్రాజెక్టుల కింద చేపట్టిన అభివృద్ధి పనులు నగర రూపురేఖలను మార్చేశాయి. మెరుగైన రహదారులు, ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ, ఇండోర్ స్టేడియం వంటి మౌలిక సదుపాయాలు పెరగడంతో, నగర శివారు ప్రాంతాలైన రేకుర్తి, తీగలగుట్టపల్లి , ఆల్గనూర్ వైపు రియల్ ఎస్టేట్ వ్యాపారం భారీగా పుంజుకుంది. ఇక్కడ ప్రస్తుతం చదరపు అడుగు ధర సగటున రూ. 7,000 నుండి రూ. 8,000 వరకు పలుకుతోంది.ఈ వృద్ధికి ప్రధాన కారణం ప్రతిష్టాత్మకమైన మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్. మానేరు నది తీరాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే పనులు తుది దశకు చేరుకున్నాయి. దీనికి అనుబంధంగా నిర్మించిన కేబుల్ బ్రిడ్జి ,ఐటీ టవర్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచాయి. ఈ ప్రాంతం చుట్టూ ఉన్న భూములకు డిమాండ్ పెరగడమే కాకుండా, కమర్షియల్ వెంచర్లకు, లగ్జరీ అపార్ట్‌మెంట్‌లకు ఇది కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది.కరీంనగర్ ఇప్పుడు కేవలం నివాస ప్రాంతంగానే కాకుండా, విద్య , వైద్య హబ్‌గా కూడా ఎదుగుతోంది. కొత్తగా అందుబాటులోకి వచ్చిన మెడికల్ కాలేజీలు, మల్టీ-స్పెషాలిటీ ఆసుపత్రులు మరియు శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్లాన్డ్ డెవలప్‌మెంట్ వల్ల పెట్టుబడిదారులు ఇక్కడ స్థిరాస్తులు కొనడానికి ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా కొత్తగా ప్రతిపాదించిన మాస్టర్ ప్లాన్ 2031 అమలులోకి వస్తే, నగరం చుట్టూ రింగ్ రోడ్డు కనెక్టివిటీ పెరిగి రియల్ ఎస్టేట్ విలువలు మరో 20 నుండి 30 శాతం పెరిగే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# ఎలుగబంటి బీభత్సం

అదిలాబాద్, ఫిబ్రవరి 13, లక్ష్యం న్యూస్:

ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల సరిహద్దుల్లో ఎలుగుబంటి సృష్టించిన బీభత్సం స్థానిక ప్రజలను భయాందోళనలకు గురిచేస్తోంది. మహారాష్ట్రలోని కిన్వట్ తాలూకా దయాల్ ధన్నూర్ గ్రామ శివారులో పొలం పనుల్లో ఉన్న ఎనిమిది మందిపై ఒక ఎలుగుబంటి ఒక్కసారిగా విరుచుకుపడింది. ఈ భీకర దాడిలో ఒకరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరొకరి పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. మిగిలిన ఆరుగురు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన తెలంగాణ సరిహద్దుకు కేవలం ఒక కిలోమీటర్ దూరంలోనే జరగడంతో అటవీ శాఖ యంత్రాంగం తక్షణమే రంగంలోకి దిగిందిఎనిమిది మందిపై దాడి చేసి తీవ్ర ఆగ్రహంతో ఉన్న ఆ ఎలుగుబంటి, ఇప్పుడు తెలంగాణ భూభాగంలోకి ప్రవేశించినట్లు అటవీ అధికారులకు సమాచారం అందింది. దీంతో ఆదిలాబాద్ జిల్లా అటవీ శాఖాధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్ సరిహద్దు గ్రామాల్లో హై అలెర్ట్ ప్రకటించారు. ముఖ్యంగా బోథ్ మండలంలోని నిగిని, మర్లపెల్లి అటవీ ప్రాంతాల్లో ఎలుగుబంటి సంచరించే అవకాశం ఉన్నందున, ఆ పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు.అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉన్న నిగిని గ్రామం నుండి మహారాష్ట్రలోని శివిని పట్టణానికి వెళ్లే రహదారిపై ప్రయాణాలను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై ఈ మార్గంలో ఎవరూ వెళ్లవద్దని సూచించారు. అలాగే, పశువుల కాపరులు తమ పశువులను మేపడానికి అడవిలోకి తీసుకెళ్లవద్దని, రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం ఒంటరిగా అటవీ శివారు ప్రాంతాలకు వెళ్లవద్దని ఖరాకండిగా చెప్పారు. మనుషులపై దాడి చేసి రక్తరుచి మరిగిన ఎలుగుబంటి ఎదురుపడితే ప్రాణాపాయం పొంచి ఉంటుందని అధికారులు హెచ్చరిస్తున్నారు.ప్రస్తుతం అటవీ శాఖ సిబ్బంది సరిహద్దు ప్రాంతాల్లో నిరంతరం పహారా కాస్తున్నారు. ఎలుగుబంటి కదలికలను కనిపెట్టేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. సమీప గ్రామాల ప్రజలు రాత్రి సమయాల్లో ఇళ్ల నుండి బయటకు రావద్దని, ఏవైనా అసాధారణ శబ్దాలు లేదా కదలికలు గమనిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు. మృగం పట్టుబడే వరకు ప్రజలు గుంపులుగా ఉండాలని, స్వీయ రక్షణ చర్యలు పాటించాలని డి.ఎఫ్.ఓ ప్రశాంత్ బాజీరావ్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.

# మేడారం కలెక్షన్లు 14 కోట్లే...

వరంగల్, ఫిబ్రవరి 13, లక్ష్యం న్యూస్:

మేడారం హుండీల లెక్కింపు ప్రక్రియ పూర్తి అయింది. వారం రోజుల పాటు మొత్తం 500 మంది సిబ్బంది 828 హుండీలను లెక్కించారు. అయితే ప్రభుత్వం అంచనా వేసిన ఆదాయం మాత్రం రాకపోవడం గమనార్హం. ఈసారి మేడారంలో దాదాపు 300 అదనపు హుండీలు ఏర్పాటు చేసి.. రూ.40 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు భావించగా.. అందులో సగం కూడా రాలేదని వెల్లడించారు. ఇక వచ్చిన ఆదాయంలో 33 శాతం మేడారం పూజారులకు అందించాల్సి ఉంటుంది.ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా భావించే.. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అంగరంగ వైభవంగా పూర్తి అయిన సంగతి తెలిసిందే. దాదాపు రెండున్నర కోట్ల మంది భక్తులు రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా.. ఇతర రాష్ట్రాల నుంచి కూడా మేడారం చేరుకుని సమ్మక్క సారలమ్మలకు మొక్కులు చెల్లించుకున్నారు. బియ్యం పోసి, బంగారం (బెల్లం) సమర్పించి.. కోరికలు కోరుకున్నారు. ఈ నేపథ్యంలోనే మహా జాతర పూర్తి కావడంతో.. మేడారంలో ఏర్పాటు చేసిన హుండీలను అధికారులు లెక్కించారు. హనుమకొండలోని టీటీడీ కళ్యాణ మండపానికి అన్ని హుండీలను తరలించిన అధికారులు లెక్కింపు పూర్తి చేశారు. ఇక మేడారం హుండీల్లో వచ్చిన ఆదాయంలో 33 శాతం అక్కడ పూజలు అందించిన పూజారులకు ఇవ్వాల్సి ఉంటుంది. మిగిలిన ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి చేరనుంది.ఈనెల 5వ తేదీన ప్రారంభమైన మేడారం హుండీల లెక్కింపు ప్రక్రియ వారం రోజుల పాటు కొనసాగి బుధవారం ముగిసింది. రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో దేవాదాయ శాఖ సిబ్బంది, వాలంటీర్లు కలిసి మొత్తం 500 మంది ఈ హుండీల్లోని సొమ్మును లెక్కించారు. మొత్తం 828 హుండీలను లెక్కించిన అధికారులు.. రూ.13,25,83,269 ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు. హుండీల లెక్కింపును పటిష్ఠ బందోబస్తు, సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణలో లెక్కించారు. మేడారం హుండీల్లో పలు దేశాలకు చెందిన కరెన్సీ, రద్దు చేసిన నోట్లు, బంగారం, వెండి, గిల్టు నగలు కూడా ఉన్నాయని అధికారులు స్పష్టం చేశారు.2 ఏళ్ల క్రితం 2024 మహా జాతరలో ఏర్పాటు చేసిన హుండీల్లో రూ.13,25,22,511 ఆదాయం వచ్చింది. ఈ ఏడాది కూడా దాదాపు అంతే మొత్తం రావడం విశేషం. 2024 జాతరలో మొత్తంగా 540 హుండీలను ఏర్పాటు చేయగా.. ఈసారి భారీగా పెంచారు. ఈసారి అదనంగా 288 హుండీలు జోడించిన అధికారులు ఏకంగా 828 హుండీలను మేడారంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ గతంలో వచ్చినంతే ఆదాయం ఇప్పుడు రావడం గమనార్హం. ఈ నేపథ్యంలోనే మేడారం జాతరకు ఈసారి హుండీ ఆదాయం తగ్గినట్లు అధికారులు ప్రకటించారు. మరోవైపు.. ఈ హుండీ లెక్కింపులో భాగంగా వచ్చిన బియ్యాన్ని తూకం వేసి.. టెండర్ల ద్వారా విక్రయించనున్నారు.సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద 588 హుండీలు ఏర్పాటు చేయగా.. పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలకు సమీపంలో మరో 152 హుండీలను అధికారులు ఉంచారు. వడి బియ్యం కోసం.. తిరుగు వారం కోసం మరికొన్ని సహా మొత్తంగా 828 హుండీలను ఈసారి మేడారం జాతరలో ఏర్పాటు చేశారు. గత కొన్నేళ్లలో మేడారం హుండీ ఆదాయాన్ని పరిశీలిస్తే క్రమంగా పెరుగుతూ వస్తోంది. 2018 మహా జాతరలో మేడారం హుండీ ఆదాయం రూ.8.14 కోట్లు రాగా.. 2020లో అది రూ.9.87 కోట్లకు పెరిగింది.ఆ తర్వాత 2022లో రూ.12.45 కోట్లు మేడారం హుండీ ఆదాయం రాగా.. 2024 జాతరలో రూ.13 కోట్ల మేర ఆదాయం లభించింది. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈసారి మేడారం జాతరను ప్రతిష్టాత్మకంగా చేపట్టి.. అక్కడ భారీగా సౌకర్యాలను ఏర్పాటు చేసింది. దీంతో భారీగా భక్తులు కూడా పోటెత్తారు. దీంతో హుండీ ఆదాయం కూడా గత జాతర కంటే 3 రెట్లు పెరుగుతుందని అధికార వర్గాలు అంచనా వేశాయి. హుండీలు కూడా అధికంగా ఏర్పాటు చేయడంతో సుమారు రూ.40 కోట్ల వరకు మేడారం హుండీల ద్వారా ఆదాయం వస్తుందని అంచనా వేశారు. కానీ లెక్కింపు పూర్తి అయ్యేసరికి 2024 జాతర కంటే స్వల్పంగానే ఎక్కువ రావడం గమనార్హం. అయితే అధికారుల అంచనాల్లో సగం కూడా రాకపోవడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## ఘోర రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ అక్కడికక్కడే మృతి

వరంగల్ లక్ష్యం న్యూస్:

పరకాలలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మాందారిపేట గోవిందపూర్ గుట్టల వద్ద మలుపు వద్ద టిప్పర్ బోల్తాపడటంతో డ్రైవర్ దేవేందర్ అక్కడికక్కడే మృతిచెందాడు. టిప్పర్ కి ఎవరు అడ్డురాలేదని, డ్రైవర్ తప్పిదం వల్లే ఈ ఘటన జరిగినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదానికి గల పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## మాజీద్ పూర్ చౌరస్తా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం - ఒకరు మృతి

మేడ్చల్ లక్ష్యం న్యూస్:

మేడ్చల్ జిల్లా జీనమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని మాజీద్ పూర్ చౌరస్తా వద్ద శుక్రవారం ఉదయం క్రేన్, టాటా ఏస్, బొలెరో వాహనాలు ఢీకొనడంతో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారికి స్థానికులు, పోలీసులు సహాయంతో సమీప ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## మున్సిపల్ ఓట్ల లెక్కింపు ప్రారంభం

హైదరాబాద్ లక్ష్యం న్యూస్:

రాష్ట్రవ్యాప్తంగా మునిసిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు శుక్రవారం ఉదయం ప్రారంభం అయింది. రాష్ట్రంలో 7 కార్పొరేషన్లు,116 మున్సిపాలిటీ లలో ఎన్నికలు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 123 కేంద్రాల్లో ఓట్లు లెక్కిస్తున్నారు..మధ్యాహ్నం వరకు మున్సిపాలిటీల ఫలితాలు సాయంత్రం లోగ కార్పొరేషన్ల ఫలితాలు వెల్లడి కానున్నాయి. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించాక సాధారణ బ్యాలెట్ పేపర్ల కౌంటింగ్ ప్రారంభం కానుంది.

# గగన్ యాన్ మరింత ఆలస్యం

బెంగళూరు, ఫిబ్రవరి 12, లక్ష్యం న్యూస్:

స్రో ప్రతిష్టాత్మక ప్రయోగం మరింత ఆలస్యం కాబోతోందా..? ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే.. అవుననిపిస్తుంది. వీలైనంత త్వరగా ప్రయోగాన్ని చేపట్టి సక్సెస్ కొట్టాలనుకున్న భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు ఏదో ఒక అవరోధం ఎదురవుతూనే ఉంది. అవి కూడా ఊహించని అవరోధాలు.. కలలో కూడా.. శత్రు దేశాలు కూడా ఊహించని వైఫల్యాలు ఇటు ఇస్రోని కూడా షాక్ గురి చేసిన ఉదాహరణలు ఇటీవల వరుసగా జరిగాయి. అవే రాకెట్ ప్రయోగం ఫలితాలు.. అదే ఇప్పుడు ఇస్రో ప్రెస్టీజియస్ ప్రాజెక్టు అయిన గగన్‌యాన్ మరింత ఆలస్యం అవుతోంది..!!భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న ప్రయోగాల్లో గగన్ యాన్ ప్రాజెక్ట్ ఒకటి. ముందుగా 2027 లో గగన్ యాన్ ద్వారా అంతరిక్షంలోకి వ్యోమగాములను పంపేందుకు ఇస్రో ఏర్పాట్లు మొదలు పెట్టింది. భారత్ చేపట్టనున్న తొలి మానవ సహిత ప్రయోగం కావడంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇస్రో ఎక్కడా రిస్క్ లేకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే ముందు అనేక దశల్లో ప్రయోగాత్మక ప్రయోగాలను చేపడుతోంది.. ఈ టెస్ట్ లాంచ్ ల ద్వారా వ్యోమగాములు క్షేమంగా తిరిగి రావడానికి ఎలాంటి సమస్యలు రాకుండా.. అలాగే అంతరిక్షంలో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా లేకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలిసేలా ఈ ప్రయోగాలు దోహదం చేస్తాయి. అసలు ప్రయోగం కంటే ముందు ఇలాంటి టెస్ట్ లాంచ్ లు 50 కి పైగా చేపట్టాల్సి ఉంటాయని ఇస్రో ముందే తెలిపింది.అయితే ఇప్పటికే పలు కీలక టెస్ట్ లాంచ్ లను ఇస్రో ఇప్పటికే పూర్తి చేసింది. కానీ ఇంకా కీలక దశలకు స్పందించిన ప్రయోగాలు ఫిబ్రవరి నుంచి పదికి పైగా ప్రయోగాత్మక ప్రయోగాలు చేపట్టాల్సి ఉందని ఇస్రో వర్గాలు అంటున్నాయి. కానీ అందుకు అనేక అవరోధాలు ఎదురవుతున్నాయి. ప్లానింగ్ ప్రకారం ఇస్రో చేపట్టాల్సిన ప్రయోగాలు వైఫల్యం కావడమే.. ఇస్రో జర్నీలో కీలకమైన అత్యంత నమ్మకమైన రాకెట్ గా పేరొందిన రాకెట్స్ వరుస అపజయాలు.. అవును యోగం చేపడుతుంది అంటే మనకంటే ఎక్కువగా పొరుగు దేశాలే వాటి విజయాన్ని నమ్ముతుంటాయి. అంతగా ఇస్రోకి కలిసొచ్చిన రాకెట్ విఫలం కావడం ఆర్థికంగా జరిగిన నష్టం కంటే సమయం వృథా అవడమే ఇపుడు ఇబ్బందిగా మారింది.ఇటీవల ఇస్రో చేపట్టి విఫలమైన ద్వారా అంతరిక్షంలోకి పంపిన ఇతర దేశాలకు చెందిన 15 ఉపగ్రహాలు వృథా అయ్యాయి. అంటే కమర్షియల్ గా భారత్ పై పెట్టుకున్న నమ్మకాలపై ప్రభావం పడింది. ఖూఒఎ-అ62 ప్రయోగ వైఫల్యం కావడంతో ఫిబ్రవరి నెలలో జరగాల్సిన గగన్ యాన్ మరో టెస్ట్ లాంచ్ ఆలస్యం అవుతోంది. ఇక కమర్షియల్ గా భారత్ కుదుర్చుకున్న ఒప్పందాల్లో భాగంగా సమయానికి చేపట్టాల్సిన ప్రయోగాలకు ప్రాధాన్యతనివాల్సి ఉంది. దీంతో గగన్ యాన్ ప్రాజెక్టు అనుకున్న సమయానికి జరుగుతుందా లేదా అన్నది ఇప్పుడు పెద్ద అనుమానంగా మారింది.గగన్‌యాన్ ప్రయోగం భారతదేశపు మొట్టమొదటి మానవ అంతరిక్ష ప్రయాణ కార్యక్రమం. ఇందులో ముగ్గురు వ్యోమగాములను కూడా భూమి దిగువ కక్ష్యకు (శ్రీనీలి ఎర్త్ ఆర్బిట్) తీసుకువెళుతుంది. వ్యోమగాముల సిబ్బందితో కూడిన ఈ మిషన్ అంతరిక్షంలో దాదాపు మూడు రోజులు ఉంటుంది. గగన్‌యాన్ అని పిలువబడే సిబ్బంది లేని ఫ్లైట్ ఇది మొదట అన్ని వ్యవస్థలను పరీక్షిస్తుంది. ఇందులో ప్రయోగాత్మకంగా ప్రయాణీకుడిగా వ్యోమమిత్ర అనే హ్యూమనాయిడ్ రోబోట్ కూడా ఇందులో అమర్చి పెట్టనున్నారు. సమయానికి గగన్‌యాన్ పూర్తి కావాలంటే ముందుగా చేపట్టాల్సిన టెస్ట్ లాంచ్ లు పూర్తి కావాల్సి ఉంది. ఇవన్నీ దాటుకుని ఇస్రో అనుకున్న సమయానికి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గగన్‌యాన్ పూర్తి చేస్తుందా అన్నది చూడాల్సి ఉంది..!

# ఏఐ వినియోగంపై కేంద్రం ఆంక్షలు

బెంగళూరు, ఫిబ్రవరి 12, లక్ష్యం న్యూస్:

కృత్రిమ మేధ ఆధారంగా రూపొందించిన కంటెంట్‌కు సంబంధించి కేంద్రం కీలక ప్రకటన చేసింది. ఏఐ జనరేటెడ్ కంటెంట్‌ను ప్రచురించేటప్పుడు సోషల్ మీడియా వేదికలు తప్పనిసరిగా లేబుల్ (వాటర్ మార్క్) వేయాలని ఆదేశించింది. ఏఐ కంటెంట్‌ను అందరూ సులువుగా గుర్తించేలా ఆ లేబుల్ ఉండాలని స్పష్టం చేసింది. ఒకసారి మార్క్ చేసి కంటెంట్, మెటా డేటాను తొలగించడం లేదా దానిని కనిపించకుండా చేయడానికి అవకాశం ఉండరాదదని తెలిపింది. చట్టవిరుద్ధమైన, అభ్యంతకరమైన, మోసపూరిత కంటెంట్‌ను నిరోధించేందుకు ఆటోమేటెడ్ టూల్స్‌ను అందుబాటులోకి తీసుకురావాలని సోషల్ మీడియా వేదికలకు సూచించింది. ఏఐ కంటెంట్‌ను దుర్వినియోగం చేస్తే జరిమానాలు, శిక్షల గురించి యూజర్లకు అవగాహన కల్పించాలని పేర్కొంది. ఇందుకోసం ప్రతి 3 నెలలకు ఒకసారి హెచ్చరికల సందేశాలు పంపించాలని తేల్చిచెప్పింది.తమ వేదికల్లో ఏఐ క్రియేషన్ లేదా డీప్‌ఫేక్ కంటెంట్‌ను తొలగించేందుకు కూడా సోషల్ మీడియ ప్లాట్‌మ్‌లకు గడువు విధించింది. ప్రభుత్వం లేదా న్యాయస్థానాలు ఆదేశాలు జారీ చేసినప్పుడు వాటిని మూడు గంటల్లోపే తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో ఏఐ క్రియేటెడ్ కంటెంట్ వాడకం విపరీతంగా పెరిగిపోతోంది. ఏది అసలు? ఏది ఏఐ? అనేది గుర్తుపట్టలేనంతంగా ఉంటోంది. అందుకే ఏఐ కంటెంట్‌ను గుర్తించేలా వాటర్ మార్క్ పెట్టాలని సోషల్ మీడియా సంస్థలకు కేంద్రం ఆదేశించింది.ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ గత నెలలో ఐటీ (ఇంటర్మీడియరీ మార్గదర్శకాలు,డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) చట్టం నియమాలు 2021 కు ప్రతిపాదించిన ముసాయిదా సవరణలు, ఆన్‌లైన్‌లో ఎఐ ఆధారిత డీప్‌ఫేక్‌లు వ్యాప్తిపై పెరుగుతున్న ఆందోళనల మధ్య తాజా ఆదేశాలు వెలువడ్డాయి. క్రియేషన్ లేదా సవరించిన కంటెంట్‌ను పోస్ట్ చేసేటప్పుడు యూజర్లు దానిని వెల్లడించడం తప్పనిసరని ముసాయిదా నియమాలు చెబుతున్నాయి. అటువంటి ప్రకటనలను ధ్రువీకరించడానికి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను సాంకేతికతను వినియోగించాలని సూచిస్తున్నాయి. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు ఇప్పటికే వినియోగదారులకు నిర్దిష్ట కంటెంట్‌ను ఏఐను ఉపయోగించి రూపొందించిన లేదా సవరించిన దానిని లేబుల్ చేయడానికి అనుమతించే మార్గదర్శకాలను విడుదల చేసింది.

# గ్రేటర్ అప్పులు ఎవరు తీరుస్తారు...

హైదరాబాద్, ఫిబ్రవరి 13, లక్ష్యం న్యూస్:

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ముఖచిత్రం మారిపోయింది. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్..మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్.. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గా విభజించింది ప్రభుత్వం. అయితే మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల విలీనం..తర్వాత వార్డుల విభజన..కొత్త కార్పొరేషన్ల ఏర్పాటుపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అవుతూనే ఉన్నాయి. ఓ వైపు సికింద్రాబాద్ పేరే లేకుండా చేశారని లష్కర్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జంట నగరాల్లో ఎంతో పేరు ప్రతిష్టలు ఉన్న సికింద్రాబాద్ ప్రాంతాన్ని మల్కాజ్‌గిరిలో సగం..హైదరాబాద్ కార్పొరేషన్‌లో సగం కలిపేసి..సికింద్రాబాద్‌కు ప్రత్యేక గుర్తింపు లేకుండా చేశారని ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. తాము అధికారంలోకి వచ్చాక సికింద్రాబాద్‌ను జిల్లా చేస్తామంటూ ప్రకటించింది. ఇక జనగణన నోటిఫికేషన్ రిలీజ్ అయ్యాక..గ్రేటర్‌లో వార్డుల విభజన, కార్పొరేషన్ల ఏర్పాటు చేశారని ఇది పూర్తిగా చట్ట విరుద్ధమని బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది.పైగా కొత్త కార్పొరేషన్ల ఏర్పాటులో..కోర్ హైదరాబాద్ రీజియన్‌లో ఎంఐఎం బలం పెరిగేలా కుట్రకు తెరలేపారని కమలనాథులు మండిపడుతున్నారు. రాజకీయ అభ్యంతరాలు ఇలా ఉండగా..ప్రభుత్వం మాత్రం అడ్మినిస్ట్రేషన్ పరంగా తన పని తాను చేసుకుపోతోంది. మూడు కార్పొరేషన్లకు కలిపి ఒకే స్పెషల్ ఆఫీసర్‌ను వేసింది సర్కార్. పైగా కొత్తగా సర్కార్ తీసుకొచ్చిన కొన్ని మార్పులు కార్పొరేషన్ల అధికారాలనే కాదు..ఆర్థిన వనరులను కూడా తగ్గించి పూర్తిగా ప్రభుత్వంపైనే డిపెండ్ అయ్యే పరిస్థితిని తీసుకొస్తుందన్న డౌట్స్ వ్యక్తం అవుతున్నాయి. పరిధిలో ఉన్న శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, ఎల్బీనగర్, ఉప్పల్ జోన్ల నుంచి గతంలో బల్దియాకు భారీ ఆస్తి పన్ను, టౌన్ ప్లానింగ్ నిర్మాణ ఫీజులతో ఆదాయం వచ్చేది. ఇప్పుడా మూడు జోన్లను వేర్వేరు కార్పొరేషన్లలో కలిపేశారు. ఇక ప్రస్తుతం ఉన్న పరిధిలో సికింద్రాబాద్, ఖైరతాబాద్, గోల్కొండ, చార్మినార్ జోన్ల పరిధిలో నిర్మాణానికి అవకాశం ఉండే భూములు చాలా తక్కువగా ఉన్నాయి. దీంతో విభజిత ప్రాంతం నుంచి వచ్చే ఆదాయం చాలా తక్కువగా ఉంటుందనేది అంచనాలు వ్యక్తం అవుతున్నాయి. ఇన్ కమ్ తగ్గి..మెయింటెనెన్స్ ఖర్చులు మాత్రం భారంగా మారే అవకాశం ఉందంటున్నారు పలువురు అధికారులుఇక మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి..నిర్మాణ అనుమతుల విషయంలో భారీ మార్పులు తీసుకొచ్చింది ప్రభుత్వం. 10 ఫ్లోర్ల వరకు మాత్రమే అనుమతులు అధికారం కార్పొరేషన్ అధికారులకు ఇచ్చింది. 10 ఫ్లోర్ల కంటే ఎక్కువ ఉండే అన్ని నిర్మాణాలకు ద్వారా పర్మిషన్లు ఇవ్వాలని డిసైడ్ చేసింది ప్రభుత్వం. గ్రేటర్ చుట్టూ జరగబోయే పెద్ద పెద్ద నిర్మాణాలకు సంబంధించిన ఫీజులు..నిర్మాణ అనుమతుల ఫీజులు మొత్తంఖజానాకు చేరే అవకాశం ఉందంటున్నారు.ఇప్పటికే రిజిస్ట్రేషన్ల సందర్భం కార్పొరేషన్లకు రావాల్సిన నొటేషన్ ఫీజు మొత్తం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో జమ అవుతుంది. ఇలా మూడు కార్పొరేషన్లకు వచ్చే నిర్మాణ అనుమతుల ఫీజు భారీగా తగ్గిపోయే పరిస్థితులు కనబడుతున్నాయి. దాంతో ఆర్థిక వనరులు తగ్గనున్నాయి. నిర్మాణ అనుమతుల విషయంలో సూపర్ పవర్‌గా మారే అవకాశం కనిపిస్తుంది. ఇక హైడ్రాకు ఇప్పటికే ఫైర్ సేఫ్టీ, మాన్ సూన్ ఎమర్జెన్సీ టీముల నిర్వహణ బాధ్యతలు అప్పగించింది సర్కార్.ఇలా కార్పొరేషన్ అధికారులు చేయాల్సిన పనులన్నీ హైడ్రాకు, వెళ్లిపోయాయన్న చర్చ ఉంది. ఇక మూడు కార్పొరేషన్లకు కలిపి జయష్ రంజన్‌ను స్పెషల్ ఆఫీసర్‌గా నియమించడంతో..కార్పొరేషన్లు ఏం పని చేయాలన్నా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయమే ఫైనల్ కానుంది. ఇలా ఒకవైపు స్పెషల్ ఆఫీసర్..ఇంకోవైపు.మరోవైపు హైడ్రా..మధ్యలో కార్పొరేషన్లు అన్నట్లు మారిపోనుంది పరిస్థితి2016 నుంచి 7వేల కోట్లకు పైగా అప్పులు చేసింది . ప్రస్తుతం 4860 కోట్ల రూపాయల అప్పులు ఉన్నాయి. వీటిని మూడు కార్పొరేషన్లకు ఎలా పంచుతారన్నది క్లారిటీ రాలేదు. ఒకవైపు ఆదాయం తగ్గిపోవడం, మరొక వైపు కార్పొరేషన్ పవర్స్‌పై రాష్ట్ర ప్రభుత్వం, హెచ్ఎండీఏ, హైడ్రా పట్టు సాధిస్తుండడంతో..మూడు కార్పొరేషన్లు ఎలా ముందుకు వెళ్తాయనేది హాట్ టాపిక్ అయ్యింది. కేవలం నిర్వహణ పనులు మాత్రమే ఈ కార్పొరేషన్లు చేపట్టే అవకాశం ఉంది.ఇక కార్పొరేషన్ల ముందున్న అతి పెద్ద సమస్య ఉద్యోగుల కొరత. కోర్ నే సిబ్బంది, అధికారుల కొరత తీవ్రంగా ఉండేది. ఉన్నవారిలోనే మూడు కార్పొరేషన్లకు చాలామందిని బదిలీ చేశారు. దాంతో లో ఉన్న సిబ్బంది తగ్గిపోగా..మల్కాజ్‌గిరి, సైబరాబాద్ కార్పొరేషన్లలో కూడా సరైన సిబ్బంది లేరు. ఇలా ముందు చూపులేకుండా..వ్యవస్థలను సెట్‌రైట్ చేయకుండా..ఆగ మేఘాలపై మూడు కార్పొరేషన్లు చేయడంతో వివాదాలు, సమస్యలు తలెత్తాయన్న టాక్ వినిపిస్తోంది.మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల విలీనం అయినప్పటి నుంచి శివారు ప్రాంతాలతో పాటు లో కూడా పాలన పడకేసిన పరిస్థితి. వార్డులు, జోన్లు, సర్కిల్స్ అవిభజన అధికారుల కేటాయింపునకే టైమ్ సరిపోయింది. ఇప్పటికీ బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్ల జారీలో క్లారిటీ రాక దరఖాస్తులు పెండింగ్ ఉండిపోతున్నాయి. నిర్మాణ అనుమతుల విషయంలోనూ..నొటేషన్ల విషయంలోనూ సాగదీత కంటిన్యూ అవుతోంది. దీంతో గ్రేటర్‌లో విలీనం, విభజన, కొత్త కార్పొరేషన్ల ఏర్పాటుతో లాభం కంటే నష్టమే ఎక్కువ ఉందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఫైనల్‌గా సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.


# కమ్యూనిస్టులకు కాంగ్రెస్ కు ఎక్కడ చెడింది...

ఖమ్మం ఫిబ్రవరి 13,లక్ష్యం న్యూస్:

తెలంగాణ పాలిటిక్స్‌లో ఊహించని ట్విస్టులు తెరమీదకు వస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐతో పొత్తు, తెలంగాణ జన సమితి మద్దతులతో..కాంగ్రెస్ లబ్ది పొందగలిగింది. అధికారంలోకి రావడంతో ఆ రెండు పార్టీల బంధాన్ని అలాగే కంటిన్యూ చేయాలని భావించింది కాంగ్రెస్ పార్టీ. ముందస్తుగా ఆ పార్టీలతో చేసుకున్న ఒప్పందం ప్రకారం హామీలను అమలు చేయాలనుకుంది.సీపీఐకి ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక సీటును కేటాయించింది. తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరామ్ కూడా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ గా నామినేట్ చేసింది. ఇక నామినేటెడ్ పదవుల విషయంలో కూడా..పదవులు ఇచ్చి బంధాలను కంటిన్యూ చేసుకోవాలని అధికార కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ బంధం నిన్న మొన్నటి వరకు అంతా బాగానే ఉన్నా..మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తూట్లు పడ్డాయి. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ ఎవరికి వారే పోటీ చేశారు.సీపీఐ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్న ఏకైక నియోజకవర్గం కొత్తగూడెం. కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యే మాత్రమే కాదు.. సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూడా. అలాంటి వ్యక్తి ప్రాతినిధ్యం వహిస్తున్న కొత్తగూడెంలోనే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్కు సీపీఐకి పొత్తు కుదరలేదు. దీంతో రాష్ట్రంలోని మిగతా చోట్ల కూడా కాంగ్రెస్తో పొత్తుకు బీటలు వారిందనే టాక్వినిపిస్తోంది.మున్సిపల్ ఎన్నికల సైరన్ మోగిన మొదట్లో.. రెండు పార్టీలు కలిసే పని చేయాలని భావించాయి. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కూడా సీపీఐతో కలిసే పనిచేస్తాయంటూ పలుసార్లు స్టేట్మెంట్లు ఇచ్చారు. కానీ కొత్తగూడెం పొత్తు విషయంలో రెండు పార్టీలు పంతం పట్టాయి.కొత్తగూడెంలో తమ ఎమ్మెల్యే ఉండటంతో మున్సిపల్ టికెట్లలో తమకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సీపీఐ పట్టుబట్టింది. కానీ ఇక్కడ కాంగ్రెస్ ససేమిరా అంటూ మొండికేసింది. మెజారిటీ సీట్లు తమకే కావాలని కాంగ్రెస్ పట్టుపట్టింది. దీంతో ఆఖరి వరకు వేచి చూసిన సీపీఐ..ఒంటరి పోరుకు మొగ్గు చూపింది. దీంతో కొత్తగూడెం ఎఫెక్ట్..రాష్ట్రంలోని మిగతా నియోజకవర్గాలపై కూడా పడింది. చాలా మున్సిపాలిటీల్లో సీపీఐ, కాంగ్రెస్ ఎవరికి వారే పోటీ చేశారు. కొన్ని చోట్ల సీపీఐ నేతలు బీఆర్ఎస్ తోనూ జట్టు కట్టారు.కొత్తగూడెంలో కాంగ్రెస్, సీపీఐ మధ్య గ్యాప్ రావడానికి ఓ కీలక మంత్రే కారణమని..రెండు పార్టీల్లో చర్చ జరుగుతోంది. కొత్తగూడెం విషయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మొదటి నుంచి కూడా స్పెషల్ ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో కొత్తగూడెం నుంచే పోటీ చేయాలని ఆయన భావించారు. కానీ పొత్తు కుదరడంతో..కొత్తగూడెం సీటును సీపీఐకి ఇచ్చి..తాను పాలేరుకు షిఫ్ట్ కావాల్సి వచ్చింది. కానీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కచ్చితంగా కొత్తగూడెం నుంచే పోటీ చేయాలనే ఆలోచనలో పొంగులేటి ఉన్నారట.కొత్తగూడెం మున్సిపల్ ఎన్నికల్లో సీపీఐని కాదని..ఒంటరి పోరాటానికి మొగ్గు చూపేలా స్కెచ్ వేశారట. ఇప్పుడు సీపీఐ రాష్ట్ర నాయకత్వం మంత్రి పొంగులేటి తీరుపై గుర్రుగా ఉందట. పొంగులేటి తీరు వల్లే రెండు పార్టీల మధ్య పొత్తుకు బీటలు వారాయని రగిలిపోతున్నారట. కాంగ్రెస్, సీపీఐ మధ్య భవిష్యత్‌తో అయినా పొత్తు ఉంటుందా.? ఇప్పుడు వచ్చిన గ్యాప్ కంటిన్యూ అవుతుందా అనేది ఎన్నికల ఫలితాలను బట్టే తేలే అవకాశం ఉంది.

# ఉదయం సీబీఎస్... రాత్రి లోకేష్..

## ఎమ్మెల్యేలతో వరుస భేటీలు







విజయవాడ, ఫిబ్రవరి 13, లక్ష్యం న్యూస్:
పవర్‌లోకి వచ్చి ఆల్రెడీ ఇరవై నెలలు అవుతుంది. ఇప్పటిదాకా అభివృద్ధి, సంక్షేమంపైనే ఫుల్ ఫోకస్ నడిచింది. త్వరలోనే స్థానిక ఎన్నికలు, మున్సిపల్ ఎలక్షన్స్ రాబోతున్నాయి. ఇప్పుడు పార్టీపై కాన్సన్‌ట్రేషన్ షిఫ్ట్ చేశారు సీఎం చంద్రబాబు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలే అపాయింట్‌మెంట్ కోరి తమను కలవాలనుకునే బదులు.. చంద్రబాబే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో భేటీ అవుతున్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై ఎలాంటి ఒపీనియన్ ఉంది.? స్థానికంగా ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేశారా.? మాకేం కావాలి.? పార్టీ పరంగా ఏం చేయాలి.? ప్రభుత్వ పరంగా చేసి పెట్టాల్సిన పనులు ఏంటి.? మీ వ్యక్తిగత సమస్యలు ఏమైనా ఉన్నాయా.? అంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ముఖాముఖి నిర్వహిస్తున్నారు. సమస్యలు చెప్పుకునేందుకు..తప్పులు సరిదిద్దుకునేందుకు అవకాశం ఇవ్వలేదనే విమర్శలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకునే పనిలో పడ్డారట. అసలే అసెంబ్లీ బడ్జెట్ సెషన్ నడుస్తుంది.ఎమ్మెల్యేలంతా 9 గంటల వరకు సభలో ఉండాలని ఇప్పటికే బాబు ఆదేశించారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలంతా బడ్జెట్ సమావేశాలు అయిపోయే వరకు విజయవాడలోనే ఉండే అవకాశం ఉంది. దీంతో ఇదే సమయంలో పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వరుసగా భేటీ అవుతూ..ఎక్కడికక్కడ సమస్యలకు చెక్ పెట్టి.. అంతా సెట్ చేసే ప్లాన్ చేస్తున్నారట.అటు మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కూడా సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతిరోజూ ఏడుగురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో డిన్నర్ మీట్ అవుతున్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకు ఈ భేటీలు జరగనున్నాయి. రోజుకు ఒక్కో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, వారి కుటుంబసభ్యులతో నారా లోకేశ్ డిన్నర్ భేటీలు కంటిన్యూ కాబోతున్నాయి. నారా లోకేష్‌తో జరిగే ఈ డిన్నర్ మీట్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటుగా వారి కుటుంబసభ్యులు కూడా హాజరవుతున్నారుఈ విందు సమావేశాల్లో నియోజకవర్గాల్లోని సమస్యలపై చర్చించడంతో పాటు..ఎమ్మెల్యేలతో నేరుగా మాట్లాడే అవకాశం లభిస్తుందని నారా లోకేశ్ భావిస్తున్నారు. ఇలా అటు సీఎం చంద్రబాబు ప్రజాప్రతినిధులకు డైరెక్షన్స్ ఇస్తూ..ఫ్యూచర్ పాలిటిక్స్‌పై దిశానిర్దేశం చేస్తున్నారట. లోకేశ్ అయితే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను బాండింగ్ పెంచుకునేలా..కమ్యూనికేషన్ గ్యాప్ రాకుండా చేస్తుంటే..ఎక్కడా అసంతృప్తులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారట.ప్రభుత్వ హయాంలో సీఎం అపాయింట్మెంట్ దొరకడం లేదంటూ అధికార పార్టీ ఎమ్మెల్యేలు కూడా గగ్గోలు పెట్టినట్లు కథనాలొచ్చాయి. పైగా తమ హయాంలో సీఎంవో నడపాల్సినంత గొప్పగా నడపలేకపోయామని వైసీపీ నేతలే చెప్తుంటారు. కడుపు చించుకుంటే కాళ్ల మీద పడుతుందనే ఆవేదనతో కొంతమంది ఎమ్మెల్యేలు కక్కలేక, మింగలేక మిన్నకుండిపోయి ఎన్నికల తర్వాత బరస్ట్ అయిపోయారు.మరికొందరు అయితే ముందు నుంచే ఆఫ్ ది రికార్డ్‌లో తమ ఆగ్రహాన్ని, ఫ్రస్ట్రేషన్‌ను వెళ్లగక్కిన సందర్భాలున్నాయి. అయితే తమ పార్టీలో, ప్రభుత్వంలో పరిస్థితికి తావు లేకుండా అటు సీఎం చంద్రబాబు, ఇటు మంత్రి లోకేశ్ సరికొత్త ఆలోచన చేశారని తెలుస్తోంది. తమ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో అయినా పూర్తిగా కొన్ని గంటలు వ్యక్తిగతంగా, మరికొంత సమయం వారి కుటుంబ సభ్యులతోనూ కలిసినట్లు ఉండటంతో పాటు.. వారి నియోజకవర్గాల్లో సమస్యలు, పార్టీ పరిస్థితి, ప్రజల అభిప్రాయాలను లోతుగా తెలుసుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారట.ఈ అసెంబ్లీ సెషన్ పూర్తయ్యేలోపు డిన్నర్ విత్ లోకేశ్ కార్యక్రమం వైరల్‌గా మారే ఛాన్స్ ఉంది. అలా అని లోకేశ్ ప్రత్యేకత ఈ ఒక్క కార్యక్రమానికే పరిమితం కాదని..మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి "ఎక్స్" వేదికగా తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలపైనా వెంటనే స్పందిస్తున్నారని గుర్తు చేస్తున్నారు.ఎక్స్‌లో తన దృష్టికి వచ్చిన సమస్యను..తన ఆఫీస్ టీమ్‌కు అసైన్ చేస్తున్నారు.. వారు ఫాలో అప్ చేసి, స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని, సమస్యను సాల్వ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు డిన్నర్ మీట్‌తో నేరుగా సమావేశం అయి..గ్రూప్‌వార్..కమ్యూనికేషన్ గ్యాప్‌కు చెక్ పెట్టి..అక్కడక్కడ ఏమైనా అసంతృప్తులు, అలకలు ఉన్నా అంతా సెట్‌రైట్ చేసేందుకు ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలుగు తమ్ముళ్లు చర్చించుకుంటున్నారు.

### టార్గెట్ 2029

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కూటమి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తెచ్చేందుకు కొత్త కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నారా లోకేశ్ ప్రజా దర్బార్ ను ఉండవల్లిలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి అనేక మంది ఈ ప్రజాదర్బార్ కు హాజరవుతూ వినతులను అందచేస్తున్నారు. వంద శాతం ఈ సమస్యలను పరిష్కరించకపోయినప్పటికీ దాదాపు ఎనభై శాతం సమస్యలు పరిష్కారమవుతున్నాయి. లోకేశ్ ప్రజాదర్బార్ కు వెళితే తమ సమస్యలను పరిష్కారం అవుతాయని భావించి అన్ని నియోజకవర్గాల నుంచి ఎక్కువ మంది ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారు.ఇక తాజాగా నారా లోకేశ్ మరొక కొత్త సంప్రదాయానికి మంత్రి శ్రీకారం చుట్టారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో ఎమ్మెల్యేల కుటుంబ సభ్యులతో సమావేశం కావాలని నిర్ణయించుకున్నారు. ఒక్కోరోజు ఒక్కో పార్లమెంటు నియోజకర్గ పరిధిలోని ఏడుగురు ఎమ్మెల్యేలకు కుటుంబ సమేతంగా నారా లోకేశ్ డిన్నర్ సమావేశాన్ని నిర్వహించనున్నారు.ఎమ్మెల్యేలతో పాటు వారి కుటుంబ సభ్యులను కలుసుకుని వారి సమస్యలను గురించి నారా లోకేశ్ తెలుసుకోనున్నారు. పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై కూడా ఆయన చర్చించనున్నారు. ఈరోజు చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గానికి చెందిన టీడీపీ ఎమ్మెల్యేలతో సమావేశం కానున్నారు. వారి సమస్యలను వినడంతో పాటు వారితో ఫొటోలు దిగి వారితో కాసేపు గడపనున్నారు.ఇక కార్యకర్తల సమావేశాలను ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉన్న టీడీపీ కార్యకర్తలను ప్రోత్సహిస్తూ వారికి గుర్తింపు ఇవ్వాలని నిర్ణయించారు. దీనివల్ల టీడీపీ సోషల్ మీడియా మరింత యాక్టివ్ అవుతుందనే ఈ నిర్ణయం తీసుకున్నారు. అధికారంలో లేనప్పుడు యాక్టివ్ గా సోషల్ మీడియాలో ఉండే కార్యకర్తలు అధికారంలోకి వచ్చిన తర్వాత పదవులు దక్కలేదని, మరికొన్ని కారణాలతో వారు యాక్టివ్ గా లేకపోవడాన్ని గుర్తించిన నారా లోకేశ్ వారిని మరింత యాక్టివేట్ చేసేందుకు ప్రోత్సాహకాలు అందించాలని నిర్ణయించినట్లు తెలిసింది. మొత్తం మీద బలగాన్ని మూడేళ్ల ముందు నుంచే ఎన్నికలకు నారా లోకేశ్ సిద్ధం చేస్తున్నారు. మరి యాక్టివ్ గా ఉండే కార్యకర్తలకు ఎలాంటి ప్రోత్సాహకాలు అందిస్తారన్నది చూడాలి.

# విజయనగరానికి పూర్వ వైభవం

విజయనగరం.ఫిబ్రవరి 13,లక్ష్యం న్యూస్:
ఉత్తరాంధ్ర ముఖచిత్రం వేగంగా మారుతోంది. విశాఖపట్నం ఐటీ , పారిశ్రామిక కేంద్రంగా విస్తరిస్తుండగా, దానికి ఆనుకుని ఉన్న విజయనగరం జిల్లా ఇప్పుడు రియల్ ఎస్టేట్ రంగంలో రెండో హాట్‌స్పాట్ గా అవతరించింది. ముఖ్యంగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులు 90 శాతానికి పైగా పూర్తి కావడమే కాకుండా, 2026 జూన్ నాటికి కమర్షియల్ ఆపరేషన్స్ ప్రారంభం కానుండటంతో ఇక్కడి భూముల ధరలకు రెక్కలొచ్చాయి.వలం పెట్టుబడిదారులే కాకుండా, విశాఖలో ఇళ్లు కొనలేని మధ్యతరగతి ప్రజలు కూడా విజయనగరం వైపు మొగ్గు చూపుతున్నారు. విజయనగరం ? విశాఖపట్నం మధ్య ఉన్న అనుసంధానత ఈ బూమ్‌కు ప్రధాన కారణం. విశాఖలోని మధురవాడ ఐటీ సెజ్ నుంచి విజయనగరం కేవలం 40 కిలోమీటర్ల దూరంలోనే ఉండటం, విశాఖ-రాయ్‌పూర్ జాతీయ రహదారి విస్తరణ పనులు వేగవంతం కావడంతో ప్రయాణ సమయం గణనీయంగా తగ్గింది.గంకలాం, నెల్లిమర్ల, చొట్టవలస వంటి ప్రాంతాల్లో పెద్ద ఎత్తున గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్లు వెలుస్తున్నాయి. విశాఖ నగర శివార్లలో గజం ధర రూ. 30,000 దాటగా, విజయనగరం పరిసరాల్లో ఇప్పటికీ రూ. 10,000 నుండి రూ. 15,000 మధ్య లభిస్తుండటం కొనుగోలుదారులను ఆకర్షిస్తోంది. మౌలిక సదుపాయాల పరంగా కూడా జిల్లా వేగంగా అభివృద్ధి చెందుతోంది. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు అనుబంధంగా ఏవియేషన్ సిటీ, లాజిస్టిక్స్ హబ్‌లు ఏర్పాటు కానుండటం వల్ల రాబోయే రోజుల్లో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.బీచ్ కారిడార్ రోడ్డు నిర్మాణం పూర్తయితే విజయనగరం నుండి విశాఖకు తీరం వెంబడి ప్రయాణం మరింత సులభతరం కానుంది. భవిష్యత్తులో ఈ రెండు నగరాలు జంట నగరాలుగా మారే అవకాశం ఉందన్న అంచనాలు రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మరింత ఊతాన్నిస్తున్నాయి.

# దువ్వాడకు లైన్ క్లియర్

శ్రీకాకుళం, ఫిబ్రవరి 13, లక్ష్యం న్యూస్:
ఏపీ అసెంబ్లీ ఆవరణలో మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డిని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కలవడం చర్చనీయాంశం అవుతోంది. గతేడాది ఏప్రిల్‌లో దువ్వాడను వైసీపీ నుంచి సస్పెండ్ చేశారు. ఆ తర్వాత వైసీపీ పార్టీకి, మాజీ సీఎం జగన్‌కు దూరంగా ఉన్నారు దువ్వాడ. అసెంబ్లీ సమావేశాల స్టార్టింగ్ రోజు సభకు అటెండ్ అయి వాకౌట్ చేసి వస్తున్న జగన్‌ను సడెన్‌గా వెళ్లి కలిశారు దువ్వాడ శ్రీనివాస్. జగన్ కాళ్లకు దండం పెట్టారాయాన.ఏం చేద్దామనుకుంటున్నావ్ శ్రీనివాస్ అంటూ జగన్ పకలరించగా..ధర్మాన సోదరులు మీకు రాంగ్ ఫీడ్ బ్యాక్ ఇచ్చారని..ధర్మానతో ఉన్న అంశాలపై మాట్లాడాలని దువ్వాడ జగన్‌కు చెప్పినట్లు తెలుస్తోంది. దువ్వాడ శ్రీనివాస్‌కు జగన్ క్లాస్ పీకారని..కొంచెం పద్ధతి మార్చుకో అని చెప్పినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే జగనే పిలిచి..ఓ సారి వచ్చి కలవమంటే కలిశానని చెప్పుకుంటున్నారట దువ్వాడ. తాడేపల్లికి వచ్చి తనను కలవాలని దువ్వాడకు జగన్ చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది.తన వాణి వినిపిస్తానని..త్వరలోనే జగన్‌ను కలుస్తానంటున్నారు దువ్వాడ. పైగా తిరుమల లడ్డూ వ్యవహారంలో భక్తుడి వైపు మాట్లాడతానని..మెడికల్ కాలేజీలని పీపీపీ విధానంలో చేపట్టాల్సిన అవసరం లేదని కూడా దువ్వాడ తన పాయింట్ వ్యూను వ్యక్తం చేస్తున్నారట. ధర్మాన, కింజరాపు సోదరులు సీట్ రాకుండా చేస్తే..వైసీపీ నుంచి జగన్ అవకాశం ఇవ్వకపోతే సొంతగా పోటీ చేసి తన బలం ఏంటో చూపించాలనే ఆలోచనలో దువ్వాడ ఉన్నట్లుగా ఇన్‌సైడ్ టాక్.వైసీపీ నుంచి సస్పెండ్ చేసినా, అధినేత జగన్ అంటే తనకు ఎంతో అభిమానమని ఎమ్మెల్సీ దువ్వాడ ఎప్పుడూ చెబుతుంటారు. అయితే పార్టీ నుంచి బయటకు పంపిన తర్వాత జగన్‌ను కలిసేందుకు ఆయనకు ఇంతవరకు అవకాశం దక్కలేదని చెబుతున్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన దువ్వాడ ఆ జిల్లాకు చెందిన వైసీపీ సీనియర్ నేతలు, మాజీ మంత్రులు ధర్మాన ప్రసాదరావు, ధర్మాన కృష్ణదాస్‌పై చేస్తున్న విమర్శలు వైసీపీని తీవ్ర ఇబ్బందికరంగా మారాయటపార్టీ సీనియర్లపై బహిరంగంగా విమర్శలు చేస్తున్న దువ్వాడ వ్యవహారం వైసీపీలో తీవ్ర చర్చే నడుస్తోందట. వైసీపీ నేతలైన ధర్మాన సోదరులను వ్యతిరేకిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ మళ్లీ పార్టీలోకి వచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం ఉంది. ఈ క్రమంలో పార్టీ అధినేత జగన్ ఆశీస్సుల కోసం ఎప్పటికప్పుడు ఆయనపై భక్తి ఉన్నట్లు చెప్పుకుంటున్నారట. అయితే దువ్వాడ విషయంలో జగన్ సాఫ్ట్ కార్నర్‌తో ఉన్నట్లుగా ఓ చర్చ నడుస్తోంది.దువ్వాడ ఫ్యామిలీ ఇష్యూ ఆయన వ్యక్తిగతమని..శ్రీకాకుళం జిల్లా నేతలతో ఉన్న పేచీని సెట్ చేసుకుంటే ఆయనపై సస్పెన్షన్ ఎత్తివేయొచ్చన్న అంచనాలున్నాయి. అయితే ధర్మానతో ఉన్న విభేదాలను జగన్ దృష్టికి తీసుకెళ్లి..తన నిర్ణయమేంటో ప్రకటించాలన్న ఆలోచనలో దువ్వాడ ఉన్నారట. అయితే 2029 ఎన్నికల్లో టెక్కలి నుంచి తాను పోటీ చేస్తానని, ఒకవేళ వైసీపీ టికెట్ ఇవ్వకున్నా ఇండిపెండెంట్‌గా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుస్తానని ఆయన చెప్పినట్లు వార్తలు రావడం వైసీపీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.అయితే ధర్మాన బ్రదర్స్‌ను టార్గెట్ చేస్తూ..తన కళింగ సామాజికవర్గంలో పట్టు పెంచుకునేందుకు దువ్వాడ పెద్ద స్కెచ్చే వేశారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ఆయన సిక్కోలు పాలిటిక్స్‌లో ఒంటరి అయిపోయారని అంటున్నారు. ఓవైపు ఫ్యామిలీలో చిచ్చు..ప్రేయసితో కలిసి వేరు కాపురం ఇవన్నీ ప్రజల్లోకి తప్పుడు సంకేతాలను పంపించాయని..వాటిని ఓవర్ కమ్ చేసేందుకే దువ్వాడ కళింగలకు అన్యాయమంటూ గళమెత్తడం స్టార్ట్ చేశారని అంటున్నారు.ఓవరాల్‌గా దువ్వాడ ఎపిసోడ్ శ్రీకాకుళంలో జిల్లాలో వైసీపీకి ఇబ్బందికరంగా మారిన పరిస్థితి. సేమ్‌టైమ్ టెక్కలి వైసీపీ ఇంచార్జ్ పేరాడ తిలక్ కూడా కళింగ సామాజికవర్గం నేత అయినా..ఆయనతో దువ్వాడకు గిట్టట్లేదట. ధర్మాన బ్రదర్స్ చెప్పుచేతల్లో పేరాడ తిలక్ పనిచేస్తూ..తన వ్యతిరేకతంగా పావులు కదుపుతున్నారని..గతంలో తనకు పార్టీ టికెట్ ఇస్తే ఆయన సహకరించలేదని అసంతృప్తితో ఉన్నారట దువ్వాడ. టెక్కలిలో ధర్మాన బ్రదర్స్ ఇన్వాల్‌మెంట్ లేకుండా..రాబోయే ఎన్నికల్లో తనకు టికెట్ ఇస్తానని హామీ ఇస్తే తిరిగి వైసీపీలో యాక్టివ్ కావాలన్నది దువ్వాడ ఆలోచనగా చెబుతున్నారు. ఈ నేపథ్యంలో దువ్వాడ విజ్ఞప్తిపై జగన్ నిర్ణయం ఎలా ఉండబోతుందనేది వేచి చూడాలి.

# నెల్లూరు జిల్లా దగదర్తి ఎయిర్‌పోర్ట్

నెల్లూరు, ఫిబ్రవరి 13, లక్ష్యం న్యూస్:
నెల్లూరు జిల్లా దగదర్తిలో కొత్తగా ఎయిర్‌పోర్ట్ ప్లాన్ చేశారు.ఇప్పటికే భూ సేకరణ చేసిన అధికారులు.. తదుపరి కార్యాచరణకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ రంగంలోకి దిగింది. దగదర్తి విమానాశ్రయ భూముల్లో డ్రోన్ సాయంతో ఓఎల్ఎస్ సర్వే చేసింది. ఈ మేరకు ఈ సర్వే రిపోర్ట్ పరిశీలించిన తర్వాత పూర్తి స్థాయిలో క్లారిటీ వస్తుంది అంటున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త ఎయిర్‌పోర్టులపై ఫోకస్ పెట్టింది.. కేంద్రం సాయంతో ఈ పనుల్ని వేగవంతం చేసింది. తాజాగా నెల్లూరు జిల్లా దగదర్తి ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించి కీలక ముందడుగు పడింది. ఎయిర్‌పోర్ట్ అథారిటీ టీమ్ విమానాశ్రయానికి సంబంధించిన భూముల్లో ఓఎల్ఎస్ సర్వే చేసింది.. ఈ భూముల్ని డ్రోన్ ద్వారా పరిశీలించారు. ఎయిర్‌పోర్ట్ అథారిటీ టీమ్ దగదర్తి విమానాశ్రయానికి సంబంధించి.. గతేడాది ఫిబ్రవరిలో భూముల్ని పరిశీలించింది. అయితే ఈ భూములకు సంబంధించి కొన్ని ఇబ్బందుల్ని ఆ టీమ్ గుర్తించింది. అప్పుడే ఆబ్‌స్టికల్ లిమిటేషన్ సర్ఫేసెస్ సర్వే (ఓఎల్ఎస్) చేస్తామని తెలిపింది.. ఆ తర్వాత ఓ రిపోర్ట్ ఇస్తామని చెప్పింది. ఎయిర్‌పోర్ట్ అథారిటీ నుంచి వచ్చిన ఆదేశాలతో డ్రోన్ సర్వే చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ టీమ్‌కు స్థానికంగా ఉండే అధికారులు అవసరమైన సాయం చేస్తున్నారు.ఈ ఓఎల్ఎస్ సర్వేలో భాగంగా విమానాశ్రయాలు, వాటి పరిసర ప్రాంతాలను పరిశీలిస్తారు. అసలు ఆ ప్రాంతం విమానాల రాకపోకలకు సురక్షితమేనా, కాదా క్లారిటీకి వస్తారు. ఈ సర్వే తర్వాత.. విమానాశ్రయం భూముల్లో గుర్తించిన అంశాలపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో అధికారులు ఓ నిర్ణయం తీసుకుంటారు. గతంలో ఎయిర్‌పోర్ట్ అథారిటీ టీమ్ భూముల్ని పరిశీలించడానికి వచ్చిన సమయంలో.. ప్రధానంగా మూడు అంశాలను గుర్తించినట్లు తెలుస్తోంది.దగదర్తి విమానాశ్రయం ప్రతిపాదించిన ప్రాంతంలో పడమర వైపు కొండ ప్రాంతం ఉంది. అంతేకాదు ఉత్తరం వైపున ఉన్న చెరువుతో పాటుగా భూముల్లోని దగదర్తి- ముంగమూరు కాలువలు ఉన్నట్లు గుర్తించారు. ఈ మూడు అంశాలు అడ్డంకిగా మారుతుందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ మూడు అంశాలను పరిగణలోకి తీసుకుని.. ప్రస్తుతం సర్వే చేస్తున్న ఎయిర్‌పోర్ట్ అథారిటీ టీమ్ ఈ మూడు అంశాలను గుర్తించనుంది. అనంతరం ఎయిర్ పోర్ట్ అథారిటీ అధికారులకు ఓ రిపోర్ట్ అందజేయనున్నారు.ఈ మూడు సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఓ నిర్ణయానికి వస్తారు. దగదర్తి ఎయిర్‌పోర్ట్ ను ఎన్నో ఏళ్ల క్రితమే ప్రతిపాదించారు.. కానీ ఆ దిశగా అడుగులుపడలేదు. కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కొత్త ఎయిర్‌పోర్ట్‌ల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది.. దగదర్తి ఎయిర్‌పోర్ట్ కోసం కూడా ప్రయత్నాలు చేసింది. ఈ మేరకు ఆ కసరత్తు కొనసాగుతోంది.

# బస్టాండ్ తరలింపుతో అవస్థలు

ఒంగోలు, ఫిబ్రవరి 13, లక్ష్యం న్యూస్:
ఒంగోలు బస్టాండ్ తరలింపు ప్రతిపాద తెరపైకి వచ్చింది. నగరంలో ట్రాఫిక్ సమ్యలు పెరగడంతో బస్టాండ్‌ను శివారు ప్రాంతానికి తరలించాలని ప్రతిపాదించారు. ఒంగోలు కార్పొరేషన్ సమావేశంలో ఎమ్మెల్యే ఈ అంశాన్ని ప్రస్తావించారు. నగర శివారు ప్రాంతంలో బస్టాండ్‌ను ఏర్పాటు చేస్తే బావుంటుంది అన్నారు. అయితే ఒంగోలు శివారు ప్రాంతంలో ఏర్పాటు చేస్తే ప్రజలు ఇబ్బందిపడతారని కొందరి వాదన. అయితే ప్రజల అభిప్రాయం తీసుకున్న తర్వాతే నిర్ణయం ఉంటుందంటున్నారు.ప్రకాశం జిల్లా ఒంగోలులో ట్రాఫిక్ రద్దీ పెరిగింది.. దీంతో రోడ్లను విస్తరించాలని నిర్ణయించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ కసరత్తు మొదలైంది. ట్రంక్ రోడ్డు విస్తరణ కోసం అధికారులు భవనాల యజమానులకు నోటీసులు కూడా జారీ చేశారు.. మరికొన్ని రోడ్లను కూడా త్వరలోనే విస్తరించేలా ప్లాన్ చేస్తున్నారు. అయితే ఒంగోలులో బస్టాండ్ సెంటర్‌తో పాటుగా మరికొన్ని చోట్ల ట్రాఫిక్ పెరిగింది. ఆర్టీసీ బస్టాండ్ నగరం నడిబొడ్డున ఉండటం, బస్సుల రాక పెరగడంతో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. దీంతో ఆర్టీసీ బస్టాండ్‌ను తరలించాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. బస్టాండ్‌ను నగర శివారు ప్రాంతానికి తరలించాలని ప్రతిపాదించగా.. కొందరు మాత్రం ప్రస్తుతం అందరికి అందుబాటులో ఉన్న చోట నుంచి ఊరి చివరకు తరలిస్తే ఇబ్బందులు ఎదురవుతాయంటున్నారు. నగర శివారు ప్రాంతం కాకుండా ప్రత్యామ్నాయాలను చూడాలని కోరుతున్నారు.ఒంగోలు నగరం మధ్యలో అప్పటి అవసరాలకు తగ్గట్లుగా 11 ఎకరాల్లో బస్టాండ్‌తో పాటుగా గ్యారేజీ కూడా ఏర్పాటు చేశారు. అయితే ప్రస్తుతం బస్సుల రాకపోకలు పెరిగాయి.. రాజధాని ప్రాంతం నుంచి డైలీ సర్వీసుల సంఖ్య పెరిగింది. వీటికి తోడు ఏపీ, తెలంగాణ నుంచి తిరుపతి, బెంగళూరు, చెన్నై వైపు వెళ్లే బస్సుల కూడా వస్తున్నాయి. గతంతో పోలిస్తే ఒంగోలులో రద్దీ పెరిగింది.. బస్టాండ్‌లో మొత్తం 28 ఫ్లాట్‌ఫాంలు ఉంటే.. ప్రతి రోజూ 1500 వరకు బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయని అంచనాలు ఉన్నాయి. కర్నూలు రోడ్డు, అద్దంకి బస్టాండ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదరవుతున్నాయి. అందుకే ఇటీవల ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆర్టీసీ బస్టాండ్‌ను తరలించాలని అధికారులకు లేఖ రాశారు.ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్‌ను నగర శివారులో ఉన్న మార్కెట్ యార్డు దగ్గర పది ఎకరాలు స్థలంలోకి తరలించాలని ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. రెండు రోజుల క్రితం జరిగిన ఒంగోలు కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే జనార్ధన్ రావు ప్రస్తావించారు. బస్టాండ్‌ను అక్కడికి తరలించి.. పీపీపీ విధానంలో అక్కడ కమర్షియల్ కాంప్లెక్స్‌లు నిర్మించాలని కూడా ప్రతిపాదించారు. అలా చేస్తే ప్రభుత్వానికి ఆదాయం కూడా వస్తుందంటున్నారు. అయితే ప్రస్తుతం బస్టాండ్ ఒంగోలుకు మధ్యలో ఉంది.. ఒకవేళ నగర శివారు ప్రాంతానికి తరలిస్తే ప్రయాణికులు, ఒంగోలు పనులపై వచ్చేవారు ఇబ్బందిపడతారంటున్నారు. ప్రయాణికులు నగరంలో నుంచి ఊరి చివరికి వెళ్లడానికి ఇబ్బంది ఎదురవుతుందంటున్నారు. అయితే నగరంలో మినీ బస్టాండ్ నిర్మిస్తే సరిపోతుందని.. అప్పుడు నగరంలోని ప్రధాన బస్టాండ్‌పై ఒత్తిడి తగ్గుతుందంటున్నారు. అయితే ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజల అభిప్రాయం తీసుకున్న తర్వాతే అంటున్నారు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్.

# మారకపోతే... వేటే

విజయవాడ, ఫిబ్రవరి 13, లక్ష్యం న్యూస్:
టీడీపీ ఎమ్మెల్యేకు పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఏపీ అసెంబ్లీ లాబీల్లో ఇద్దరు నేతలు మాట్లాడుకున్నారు.. ఇకపై పద్ధతి మార్చుకోవాలని పల్లా ఎమ్మెల్యేకు చెప్పారు. కొంతకాలంగా ఎన్టీఆర్ జిల్లా తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వరుసగా వివాదాల్లో చిక్కుకుంటున్నారు. సొంత పార్టీ నేతలపై ఆరోపణలు చేస్తూ వార్తల్లో నిలుస్తున్నారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిపై కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు.. ఎన్నికల్లో టికెట్ కోసం డబ్బులు వసూలు చేశారంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అలాగే వాట్సాప్ స్టేటస్‌లతో సొంత పార్టీ నేతల్ని టార్గెట్ చేశారు. ఈ క్రమంలో టీడీపీ అధిష్టానం ఎమ్మెల్యే తీరుపై ఆగ్రహంగా ఉంది.తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వ్యవహారం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది. అమరావతి ఉద్యమ నేతగా గుర్తింపు పొంది, చంద్రబాబు నాయుడు నమ్మకంతో టికెట్ ఇచ్చి గెలిపించిన కొలికపూడి.. ప్రస్తుతం అదే పార్టీకి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా యుద్ధం ప్రకటిస్తున్నారా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. కొలికపూడి శ్రీనివాసరావు గత కొంతకాలంగా తన అసంతృప్తిని నేరుగా కాకుండా వాట్సాప్ స్టేటస్‌ల ద్వారా వ్యక్తం చేస్తున్నారు. ఆయన పెట్టిన ఓ స్టేటస్ కూటమి ప్రభుత్వంలో కలకలం రేపింది. 3 వారాల పాటు 35 గ్రామాల్లో 480 కుటుంబాలతో ఆత్మీయ సంభాషణ జరిపాను.. రోడ్లు లేని పల్లెలు, ఉద్యోగాలు రాని పిల్లలు.. పల్లె కన్నీరు పెడుతోంది అనే అర్థం వచ్చేలా ఆయన పోస్ట్ చేయడం, పరోక్షంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సొంత పార్టీ ఎమ్మెల్యే అయి ఉండి, విపక్ష వైసీపీ విమర్శించే తీరులోనే ఆయన పోస్ట్‌లు ఉండటం పార్టీ శ్రేణులను విస్మయానికి గురిచేస్తోంది.కేవలం ప్రభుత్వంపైనే కాకుండా, పార్టీలోని కీలక నేతలను కూడా ఆయన టార్గెట్ చేస్తున్నారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తన వద్ద టికెట్ కోసం రూ. 5 కోట్లు డిమాండ్ చేశారని, ఇప్పటికే కొంత మొత్తం చెల్లించానని సంచలన ఆరోపణలు చేశారు. అంతేకాకుండా, నియోజకవర్గంలో మండల అధ్యక్షుల ఎంపికలో తన ప్రమేయం లేదని, పేకాట క్లబ్‌లు నడిపేవారికి పదవులు ఇస్తున్నారంటూ బహిరంగంగానే విమర్శలు గుప్పించారు. ఈ పరిణామాలు టీడీపీ హైకమాండ్‌కు పెద్ద తలనొప్పిగా మారాయి.కొలికపూడి వైఖరి చూస్తుంటే ఆయన వైసీపీ వైపు అడుగులు వేస్తున్నారా అనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఎంపీ కేశినేని చిన్ని కూడా కొలికపూడిని వైసీపీ కోవర్టు గా అభివర్ణించడం ఈ అనుమానాలకు బలం చేకూర్చింది. గతంలో వైసీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో ఆయన భేటీ అవ్వడం, వైసీపీ సర్పంచ్‌లకు ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు రావడంతో.. ఆయన త్వరలోనే కండువా మార్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది.ఇప్పటికే టీడీపీ క్రమశిక్షణ కమిటీ ఆయనకు నోటీసులు ఇచ్చి వివరణ కోరింది. చంద్రబాబు నాయుడు కూడా గతంలో ఆయనను హెచ్చరించినట్లు వార్తలు వచ్చాయి. అయితే, కొలికపూడి మాత్రం తన తీరు మార్చుకోకపోగా, మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ఒకవేళ పార్టీ తనపై చర్యలు తీసుకుంటే, అది తనకు రాజకీయంగా మైలేజ్ ఇస్తుందని, సానుభూతి పొందే అవకాశం ఉంటుందని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన తన నియోజకవర్గంలో సొంతంగా కార్యక్రమాలు చేసుకుంటూ, పార్టీ యంత్రాంగాన్ని పక్కన పెట్టేశారు. అలాగే టీడీపీ నుంచి కూడా ఆయనకు పిలుపులు రావడం లేదు. అమరావతి ఉద్యమంతో కొలికపూడి శ్రీనివాసరావు మంచి పేరు తెచ్చుకున్నారు. ఈ క్రమంలో 2024 ఎన్నికల్లో టీడీపీ తిరువూరు టికెట్ ఇచ్చింది.. ఆయన విజయం సాధించారు. ఆ తర్వాత నుంచి ఆయన వరుసగా వివాదాల్లో చిక్కుకుంటున్నారు. సొంత పార్టీ నేతల్ని టార్గెట్ చేయడంతో అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసింది. గతంలో ఒకసారి అధిష్టానం పిలిచి మాట్లాడింది.. అయినా సరే ఆయన మాత్రం వెనక్కు తగ్గలేదు. ఆయన తీరు మార్చుకోకుండా సొంత పార్టీ నేతలపై వాట్సాప్ స్టేటస్‌లు పెట్టారు. అలాగే గతేడాది కొలికపూడి మాజీ మంత్రి పెద్దిరెడ్డిని ఎయిర్‌పోర్టులో కలవడంపై కూడా దుమారం రేగింది. అయితే ఈ ఎపిసోడ్‌పై అధిష్టానం ఆరా తీసింది.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO